**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 25-03-2025 | సంపుటి : 11 | సంచిక : 68 | పేజీలు : 8 | వెల : రూ 3-00


కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

### ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ
### ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు

అమరావతి,మార్చి24: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు– కలెక్టర్ల సమావేశం జరగనుంది.

పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు– చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి.15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు– అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం–టె–షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు– చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. వీటితో పాటు– నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు..ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్–టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు– ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి



వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# ఉగాది సందర్భంగా పీ4 ప్రారంభం

### పేదలకు అండగా నిలవడమే లక్ష్యం
### పి4పై చంద్రబాబు సమీక్ష



అమరావతి,మార్చి24: ఉగాది సందర్భంగా అమరావతిలో పీ4 ప్రారంభం అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సాయం అందించే చేతులకు వేదిక పీ4 అని అన్నారు. సంపన్నులు - పేదలను ఒకేచోటకు చేర్చడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చని కోరారు. పబ్లిక్–ప్రైవేట్–పీపుల్ పార్టనర్షిప్ పీ4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. పేదలకు అండగా నిలిచేవారు మార్గదర్శకులని, లబ్ధి పొందేది బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పార్లమెంట్ సభ్యుల వేతనాలు పెంపు



పార్లమెంట్ సభ్యుల జీతాలు, డైలీ అలవెన్సెస్,పెన్షన్, అదనపు పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. వాటిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పార్లమెంట్ సభ్యుల జీతం లక్ష రూపాయలుగా ఉంది. దాన్ని ఏకంగా లక్షా 24 వేలకు పెంచింది. డైలీ అలవెన్సెస్ను 2వేల నుంచి 2,500లకు పెంచింది. పెన్షన్ విషయానికి వస్తే.. మాజీ సభ్యులకు ప్రతీ నెల 25 వేల పెన్షన్ అందుతోంది. దాన్ని 25 వేలనుంచి 31 వేలకు పెంచింది. మాజీ సభ్యుల అదనపు పెన్షన్లోనూ మార్పులు చేసింది. దాన్ని 2 వేల నుంచి 2,500లకు పెంచింది. ఈ పెంపు ఏప్రిల్ 1, 2023నుంచి అప్లై అవుతుంది.కొద్దిరోజుల క్రితమే కర్ణాటక ప్రభుత్వం.. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలను పెంచింది. అది కూడా 100 శాతం జీతాలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నెల జీతం లక్ష ఉంటే.. పెంచిన జీత ప్రకారం 2 లక్షలు అవుతుంది. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అసెంబ్లీలో రచ్చకు దారి తీసింది. ప్రతి పక్షాలు దీన్ని తీవ్రంగా తప్పుబట్టాయి. ప్రభుత్వంలోని వారు మాత్రం దీన్ని సమర్థించు కుంటున్నారు. కర్ణాటక హోం మినిస్టర్ జి. పరమేశ్వర దీనిపై మాట్లాడుతూ.. 'సాధారణ ప్రజల ఖర్చులు పెరుగుతున్నట్లే.. ప్రజా ప్రతినిధుల ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. సాధారణ పౌరుడిలాగే.. ఓ ఎమ్మెల్యే కూడా ఇబ్బందిపడుతున్నాడు. ఎమ్మెల్యేలతో పాటు ఇతరులనుంచి కూడా ప్రతి పాదనలు వచ్చాయి. అందుకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసు కున్నారు. అందరూ బతకాలి కదా..' అని అన్నారు.

# ఏపీ ఉద్యోగులకు శుభవార్త

అమరావతి, మార్చి24(ఆర్ఎన్ఎ): ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబుబు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6, 200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే.

# ఏపీలో క్యాన్సర్ కేసులు.. షాకింగ్ విషయాలు వెల్లడించిన మంత్రి సత్యకుమార్

అమరావతి: క్యాన్సర్ వ్యాధి కేసులు ఎక్కువగా నమోదవుతున్న తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఇంటింటి సర్వే, వైద్యశిబిరాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఈ కేసులపై ఆరా తీస్తుంది. ఇందుకు సంబంధించి మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఏపీ వ్యాప్తంగా భలబద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదు అవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీంలను అక్కడికి పంపామని అన్నారు. నాన్ కమ్యూనికబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనికబుల్ డీసీజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని చెప్పారు.ఇప్పటి వరకూ కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్షా నలభై ఐదు వేల 649మంది వేర్వేరు క్యాన్సర్లతో బాధపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని తెలిపారు. భలబద్రపురానికి సంబంధించి రెండు రోజుల పాటు



10800 మంది జనాభాలో 3500 ఇండ్లు ఉన్నాయని తెలిపారు. వీరిలో 2803 ఇండ్లవద్దకు వెళ్లి 8830మందికి పరీక్షలు చేయగా 38కేసులు బయటపడ్డాయని తెలిపారు. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయన్నారు. ఇండియాలో 14లక్షల 13 వేల కొత్త క్యాన్సర్ కేసులు వచ్చాయన్నారు.లక్ష జనాభాకు 367 మంది అంటే 10వేలు జనాభా ఉన్న భలబద్రపురంలో 32కేసులు ఉన్నాయని తెలిపారు. అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డిను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని అన్నారు.ఆయన అసెంబ్లీలో మాట్లాడటం వల్ల మీడియాలో, పేపర్లలో హైలెట్ అయ్యి అందరికీ తెలిసిందని అన్నారు. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రీనింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయని వివరించారు. క్యాన్సర్ ట్రీట్మెంట్ను 2022–25 మధ్య ఎన్టీఆర్ వైద్యసేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స చేశారని తెలిపారు. భలబద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదని అన్నారు. స్క్రీనింగ్ ట్రైయిన్డ్ సీహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు... ఆశా వర్కర్లు కాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ ఆ సమస్యపై కూడా మాట్లాడాలి : రాహుల్గాంధీ

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ పైన, బీజేపీమాతృసంస్థ ఆరెస్సెస్పైన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. దేశంలోని ఓ సంస్థ భారతదేశ భవిష్యత్తును, దేశంలో విద్యావ్యవస్థను ఖతం చేయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ సంస్థ మరేదో కాదని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని ఆయన చెప్పారు.ఒకవేళ భారత విద్యావ్యవస్థ క్రమంగా ఆరెస్సెస్ చేతుల్లోకి వెళ్తే దేశం పూర్తిగా నాశనమవుతుందని



రాహుల్గాంధీ అన్నారు. దేశంలో ఎవరికీ ఉద్యోగాలు రావని, దేశం పని ఖతమవుతుందని వ్యాఖ్యానించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఔజఎ నిరసన కార్యక్రమంలో రాహుల్గాంధీ మాట్లాడారు. అన్ని విద్యార్థి సంఘాలు కార్యక్రమానికి వచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని చెప్పారు. దేశంలో ఏం జరుగుతుందో విద్యార్థులకు చెప్పాల్సిన బాధ్యత విద్యార్థి సంఘాలపైనే ఉందన్నాం. దేశంలోని అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సెలర్స్లో యూనివర్సిటీలకు వీసీలను కూడా ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసే రోజులు రాబోతున్నాయని అన్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరమని, అలా జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో నిరుద్యోగ సమస్య ప్రధాన సమస్యగా ఉన్నదని రాహుల్గాంధీ అన్నారు.కొన్ని రోజుల క్రితం ప్రధాని మోదీ పార్లమెంటులో కుంభమేళా గురించి మాట్లాడారని, తాను ఆయనకు ఒక విషయం చెప్పదల్చుకున్నానని రాహుల్గాంధీ అన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 25-03-2025

## రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయన డానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళు న్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డౌట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు.ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని అఃఆ హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022-23లో దాతలు ఐటీ చట్టంలోని 80ఉ ఉః అలాగే 80ఉఉఅ కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయటపెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023-24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఉఅఅని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది.ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయటపెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి. అయినా సరే కొందరు ఎవరికీ దొరకుతూం

# మేడిగడ్డ పాపాలు

కరీంనగర్, మార్చి 24,మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణమని నివేదిక తేల్చింది. ఈ మేరకు 257 పేజీలతో కూడిన నివేదికను ప్రభుత్వానికి విజిలెన్స్ సమర్పించినట్లు సమాచారం. ఈ నివేదికలో పేర్కొన్న అంశాలంటూ కొన్ని విషయాలు బయటకు వస్తున్నాయి.. బ్యారేజీ నిర్మాణంలో కీలకమైన సీకెంట్ పైల్స్ వేయడంలో తీవ్ర లోపం జరిగిందని పేర్కొంది.ప్రైమరీ పైల్స్ వేసిన ఒకట్రెండు రోజుల్లో ఆర్సీసీ సీకెంట్ పైల్స్ వేయాల్సి ఉండగా.. నెల నుంచి నెలన్నర తర్వాత వేశారు. సీకెంట్ పైల్స్ ఎలా వేయాలన్నదానిపై నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ-పీఈఎస్ తమ అంతర్గత డాక్యుమెంట్నే అమలు చేయలేదు.నీటిపారుదల శాఖకు చెందిన ఫీల్డ్ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్లు కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయారు. ఫీల్డ్ ఇంజినీర్లకు సీకెంట్ పైల్స్ గురించి అవగాహన లేదు. దీని మీద ఉన్నతస్థాయి ఇంజినీర్లు పర్యవేక్షణ చేయలేదు.సీడీవో ఆమోదించిన డ్రాయింగులను అమలు చేయలేదు. లోపభూయిష్ఠ నిర్మాణం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సీకెంట్ పైల్స్ నిర్మాణంలో లోపం వల్ల రాఫ్ట్ కింద పైపింగ్ ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయి. ఈ కారణంగానే అంతిమంగా ఏడో బ్లాక్ కుంగింది.బ్యారేజీ కుంగడానికి నిర్మాణ సంస్థ చర్యలు కూడా కారణమని విజిలెన్స్ తమ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లడానికి కారణమైందని భావిస్తున్నారు. 2021 డ్యాం సేఫ్టీ చట్టం, పీడీపీపీ చట్టం-1984, పీసీ యాక్టు-1988, ఐపీసీలోని 120(బీ), 336, 409, 418, 423, 426 ప్రకారం సంస్థపై క్రిమినల్ ప్రాసిక్యూషన్కు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి సిఫార్సు చేసింది. మేడిగడ్డ ఏడో బ్లాకు స్థానంలో కొత్తది నిర్మించడానికి అయ్యే వ్యయాన్ని నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని సూచించింది. క్రిమినల్ ప్రాసిక్యూషన్కు సిఫార్సు చేసిన 17 మంది ఇంజినీర్లపైనా ఈ చట్టాల ప్రకారమే చర్య తీసుకోవాలని సూచించింది.ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా ఇంజనీర్లు చేశారు. పని పూర్తికాకుండానే పూర్తయినట్లు సర్టిఫికెట్ ఇవ్వడం, బ్యారేజీకి మరమ్మతులు చేయకున్నా పట్టించుకోకపోవడం ప్రభుత్వాన్ని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ కలిసి ప్రభుత్వ ప్రయోజనాలకు భిన్నంగా కుట్ర చేసినట్లు స్పష్టమవుతోంది. పరిపాలనా అనుమతి ఇచ్చిన దానికన్నా డీవియేషన్ అదనంగా పెరిగితే 15 శాతం వరకు ప్రభుత్వానికి సమాచారమిచ్చి చీఫ్ ఇంజినీరే సవరించిన సాంకేతిక అనుమతి ఇవ్వొచ్చు. అయితే మొదటిసారి సవరించిన అంచనా ఆమోదం పొందకముందే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా చీఫ్ ఇంజినీర్ 15 శాతం డీవియేషన్కు ఆమోదం తెలిపారు. మొదట సవరించి ఇచ్చిన అంచనాలో ఉన్న కొన్ని పనులు చేయలేదు.అయితే అంచనాలో లేని పనులను చేసి బిల్లులు పొందారు. కొన్ని మంజూరు చేసిన క్వాంటిటీస్ కన్నా ఎక్కువ చేసి బిల్లులు తీసుకున్నారు. రూ.1,343.76 కోట్ల డీవియేషన్కు చీఫ్ ఇంజినీర్ ఆమోదం తెలిపారు. 2018 జూన్ 23న రూ.3,260 కోట్ల సవరించిన అంచనాకు ఆమోదం రాగా, అంతకుముందే 2018 జూన్ 14న రూ.1,343.76 కోట్ల డీవియేషన్ను చీఫ్ ఇంజినీర్ ఆమోదించారు. క్వాలిటీ కంట్రోల్కు సంబంధించి 1,88,257 క్యూబిక్ మీటర్ల టెస్ట్ రిజిస్టర్లు లేవు. ఇందులో భారీగా అవకతవకలు జరిగాయి.కాఫర్డ్యాం నిర్మాణానికి అంచనా వ్యయం తొలుత రూ.12.95 కోట్లు ఉండగా, 2018 జూన్ 23న మొదట సవరించిన అంచనాలో రూ.11.64 కోట్లకు తగ్గింది. రెండోసారి సవరించిన అంచనాలో రూ.61.21 కోట్లకు చేరింది. కాఫర్డ్యాంకు సంబంధించిన వివరాలు ఎక్కడా నమోదు చేయలేదు. విజిలెన్స్ రికార్డులు సీజ్ చేసే సమయంలో ఎంబీ-23, పేజీ-11లో పొందుపరిచారు. తర్వాత రికార్డు చేసిన 46,851 క్యూబిక్ మీటర్ల పనిని రద్దు చేశారు.బ్యారేజీ ప్రారంభం జరిగిన తర్వాత కాఫర్డ్యాం వ్యయాన్ని భారీగా పెంచి సవరించిన రెండో అంచనాను ఆమోదించడం నిధులను దుర్వినియోగం చేయడం, కాంట్రాక్టర్కు అయాచిత ప్రయోజనం కలిగించడానికేనని స్పష్టం చేసింది. ఈ నివేదికలోని అంశాల ఆధారంగా, మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో జరిగిన లోపాలు, అక్రమాలకు కాంట్రాక్టు సంస్థ, ఇంజినీర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది.

ఆఫీసర్లపై క్రిమినల్ కేసులుమేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనలో బాధ్యులను చేస్తూ.. 17 మంది ఇంజనీర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సజెస్ట్ చేసింది. సస్పెన్షన్ లాంటి చర్యలు సరిపోదని భావించింది. అడుగడుగునా ఆ ఇంజనీర్ల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉందని గుర్తించింది. అందుకే వారిపై ఏకంగా క్రిమినల్ చర్యలకే సిఫార్సు చేయడం మామూలు విషయం కాదు.ఆ 17 మంది కాకుండా.. మరో 30 మందిపై డిపార్ట్మెంటల్ యాక్షన్ తీసుకోవాలని సూచించింది. ఈ లిస్ట్లో కాళేశ్వరం మాజీ ఇఔఅ నల్లా వెంకటేశ్వర్లు లాంటి టాప్ అధికారితో పాటు.. గతంలో ఽఇ స్థాయిలో పనిచేసిన రమణారెడ్డి, ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా ఉన్న తిరుపతిరావు తదితరులు ఉన్నారు. దోషులుగా తేలిన 30 మంది ఇంజనీర్లలో వేరు వేరు విభాగాలకు చెందిన ఆఇఇలు, ఽఇఇలు ఉన్నారు.మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజీకి కారణమంటూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తప్పుబట్టిన ఆ 47 మంది ఇంజనీర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవాలా అనే దానిపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చిస్తున్నట్టు సమాచారం. కఠిన చర్యలకే మొగ్గు చూపాలా? వారి పదోన్నతులు ఆపేయాలా? ప్రభుత్వం సలహా తీసుకోవాలా? కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ రిపోర్ట్ కూడా వచ్చే వరకు ఆగాలా? ఇలా రకరకాల కోణాల్లో ఆలోచిస్తున్నారని తెలుస్తోంది.కేవలం ఇంజనీర్లపైనే కాదు.. మేడిగడ్డ బ్యారేజీని నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థపైనా యాక్షన్ తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సూచించింది. అయితే, మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటులో తమ తప్పేమీ లేదని ఒఉ కంపెనీ మొదటినుంచీ వాదిస్తోంది. ప్లేస్ అండ్ ప్లాన్ డిసైడ్ చేసింది అప్పటి కేసీఆర్ సర్కారేనని.. తాము కేవలం నిర్మాణం మాత్రమే చేశామని చెప్పుకొస్తోంది. బ్యారేజీ నాణ్యతలో ఎలాంటి లోపం లేదని.. డిజైన్ ప్రాబ్లమ్ వల్లే బ్యారేజీ కుంగి ఉంటుందనేది ఎల్ అండ్ టీ వాదన. అందుకే, నిర్మాణ సంస్థ చెప్పినదాని ప్రకారమైనా.. విచారణలో బయటకు వస్తున్న విషయాల మేరకైనా.. మేడిగడ్డ డ్యామేజీలో పాపం అంతా కేసీఆర్దేనని స్పష్టమవుతోంది. ఎంక్వైరీ కంప్లీట్ అయితేగానీ అసలు దోషులెవరో తేలదు. ఆనాటి సర్కారు ఆడిచ్చినట్టూ ఆడిన అధికారులకు సైతం చిక్కులు తప్పట్లేదు.

# ఆన్ లైన్ బెట్టింగ్ షురూ...

హైదరాబాద్, మార్చి 24 ఐపీఎల్ 2025 కొత్త లీగ్ సీజన్ మొదలైంది. మార్చి 22 నుంచి క్యాష్ రిచ్ లీగ్ దాదాపు 2 నెలలపాటు క్రికెట్ ప్రేమికులకు వినోదాన్ని పంచనుంది. దీంతో క్రికెట్ ప్రియులు ఆసక్తి మొత్తం అటు వైపు మళ్లుతోంది. తమ ఫేవరెట్ టీమ్స్ మ్యాచులు చూసేందుకు ఆడియెన్స్ రెడీ అవుతున్నారు. ఈసారి సన్రైజర్స్ ఫ్యాన్స్ తెగ ఎంజాయ్ చేయనున్నారు. దీనికి కారణం ఉప్పల్ స్టేడియంలో ఎస్ఆర్హెచ్ మ్యాచులతో పాటు ఓ క్వాలిఫయర్, ఒక ఎలిమినేటర్ మ్యాచ్ కూడా జరగనుంది. హైదరాబాద్లో ఐపీఎల్ సీజన్ ప్రారంభం కావడంతో బ్లాక్ టికెట్ దందా జోరుగా సాగుతోంది. ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు ఒకే రోజు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. రేపు జరగబోయే సన్రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్కు బ్లాక్ టికెట్ల అమ్మకాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. భరద్వాజ్ అనే వ్యక్తిని బ్లాక్ టికెట్లు అమ్ముతుండగా పోలీసులు అరెస్టు చేశారు. సంపత్, హరి అనే ఇద్దరు వ్యక్తులు ఐదు బ్లాక్ టికెట్లతో రెడ్హ్యాండెడ్గా పట్టుబడ్డారు. నిందితుల నుంచి ఐదు టికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంపత్, హరిలపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో నేడు జరగబోయే సన్రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్కు టికెట్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్లాక్ టికెట్ల అమ్మకాలు కూడా పెరిగాయి. పోలీసులు బ్లాక్ టికెట్ల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఐపీఎల్ మ్యాచ్ల సందర్భంగా బ్లాక్ టికెట్ల అమ్మకాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఐపీఎల్ మ్యాచ్ల సందర్భంగా బ్లాక్ టికెట్ల అమ్మకాలను అరికట్టడానికి పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.స్టేడియం పరిసరాల్లో.. ఆన్లైన్ ప్లాట్ఫారమ్లపై పోలీసులు నిఘా ఉంచారు. బ్లాక్ టికెట్లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద టికెట్లు అమ్ముతుండగా.... నాలుగు టికెట్లు స్వాధీనం చేసుకున్నారు.బ్లాక్ టికెట్లు కొనుగోలు చేయవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. బ్లాక్ టికెట్లు కొనుగోలు చేయడం చట్టవిరుద్ధం.. దీనికి జరిమానా, జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.సన్రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ లకు సంబంధించిన టికెట్లు ఆన్లైన్, ఆఫ్లైన్లలో అందుబాటులో ఉంటాయి. జొమాటోకు చెందిన డిస్ట్రిక్ట్ యాప్ లేదా వెబ్సైట్ లో టికెట్లను కొనుగోలు చేయవచ్చు.ఒకవేళ టికెట్ల కోసం ఎస్ఆర్హెచ్ అధికారిక వెబ్సైట్లకు వెళ్లినా తిరిగి డిస్ట్రిక్ట్.ఇన్ వెళ్లినా సైట్కే లింక్ రీడైరెక్ట్ అవుతుంది. ఇప్పటికే ఈ సీజన్లోని తొలి రెండు మ్యాచులకు సంబంధించిన టికెట్లను మార్చి 7న అందుబాటులో ఉంచారు. అవి హాట్ కేకుల్లా అమ్ముడ అయిపోయాయి.

# 100 మందికి 105 ఫోన్లు...

హైదరాబాద్, మార్చి 24 తెలంగాణలో మొబైల్ వినియోగదారులు ఉన్న జనాభా కంటే ఎక్కువ ఉన్నట్టు ట్రాయ్ ఓ నివేదిక విడుదల చేసింది. సెప్టెంబర్ వరకు ఉన్న డేటా ప్రకారం తెలంగాణలో టెలిఫోన్ వినియోగదారుల సంఖ్య 4.19 కోట్లు. ఇందులో మొబైల్ వినియోగదారులు 4.4 కోట్ల మంది, ల్యాండ్లైన్ వినియోగదారుల 15.25 లక్షల మంది ఉన్నారు. రాష్ట్ర వైర్లెస్ టెలీ డెన్సిటీ 105.32 శాతం అంటే ప్రతి 100 మందికి 105కిపైగా మొబైల్ ఫోన్లు ఉన్నట్టు నివేదికలో తేలింది. ఈ డెన్సిటీలో గోవా టాప్లో ఉంటే తర్వాత స్థానం కేరళది. అనంతరం హర్యానా మూడో స్థానం ఉంది. తెలంగాణ నాల్గో స్థానంలో ఉంది. టాప్లో ఉన్న గోవాలో ప్రతి వందమందికి 152 ఫోన్లు కలిగి ఉన్నారు. కేరళ-115, హర్యానా 114 శాతం ఉందన్నమాట. డిజిటల్ కనెక్టివిటీలో తెలంగాణకు ఇదో మైలురాయిగా చెప్పవచ్చు. ప్రస్తుతం జాతీయ సగటు 82 శాతమే ఉంటే తెలంగాణ వంద దాటిపోయింది. ఇది తెలంగాణ వ్యాప్తంగా డిజిటల్ సదుపాయాలు ఏ స్థాయిలో విస్తరిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. టెలిఫోన్ వినియోగంలో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. గ్రామాల్లో 39 శాతం ఉంటే... పట్టణాల్లో 60 శాతంపైగా ఉంది. మొబైల్ ఫోన్ల వినియోగంలో గ్రామాల్లో 41శాతం ఉంటే... పట్టణాల్లో 59శాతంగా ఉంది. ల్యాండ్లైన్ ఫోన్లను గ్రామాలల్లో కేవలం నాలుగు శాతం మందే వాడుతుంటే పట్టణాల్లో పట్టణాల్లో 96 మంది యూజ్ చేస్తున్నారు. డిజిటల్ కనెక్టివిటీని విస్తరించడానికి, ఇంటర్నెట్ యాక్సెస్ను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయి. మొబైల్ నెట్వర్క్ కవరేజీ మెరుగుపరిచి ఇంటర్నెట్ సేవలు అందడంతో ఎక్కువ మంది డిజిటల్ వైపు మొగ్గుతున్నారు. ఇది గ్రామీణ, పట్టణ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఇలా డిజిటల్ పెసిలిటీ పెరుగుదల విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యాపారం, పాలనకు సహాయకారిగా ఉంటాయి.

# దేవాదుల... ఇలా అయితే ఎలా...

వరంగల్, మార్చి 24, దేవాదుల ప్రాజెక్ట్ పనులు ప్రభుత్వానికి సవాల్ గా మారాయి. దేవన్నపేట పంప్ హౌజ్ లోని మోటార్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వీటిని ఆన్ చేసేందుకు టెక్నికల్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతుండటంతో రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది.దేవాదుల ప్రాజెక్టు థర్డ్ ఫేజ్ లో భాగంగా హనుమకొండ జిల్లా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్ ఓపెనింగ్ పనులు రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ గా మారాయి. ఓ వైపు కరువు పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతుండగా.. దేవన్నపేట పంప్ హౌజ్ లోని మూడు మోటార్లలో ఒకదానిని ప్రారంభించి, అత్యవసరంగా సాగునీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్లాన్ చేసింది మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇతర నేతలు ఒక మోటార్ ను ప్రారంభించేందుకు అక్కడికి వెళ్లారు. కానీ మోటార్లు, పంపింగ్ వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా మోటార్ ను ఆన్ చేయలేకపోయారు. దీంతోనే సాంకేతిక లోపాన్ని సవరించేందుకు ఆస్ట్రియా దేశం నుంచి ప్రత్యేక టీమ్ ను సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ రప్పించింది. దాదాపు ఐదు రోజులుగా టెక్నికల్ టీమ్ తలపడుతున్నా.. ఇంతవరకు మోటార్ ఆన్ కాకపోవడంతో ప్రభుత్వ పెద్దలు కూడా తలలు పట్టుకోవాల్సి వస్తోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి టీడీపీ ప్రభుత్వం 2004లో రూ.6016 కోట్ల అంచనా వ్యయంతో జువ్వాడి చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు ప్రారంభించింది. కానీ ఆ తరువాత ప్రభుత్వం మారిపోగా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్సార్ పీరియడ్ లో దేవాదుల ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. ఈ మేరకు వైఎస్సార్ హయాంలోనే దేవాదుల ప్రాజెక్ట్ ఫస్ట్, సెకండ్ ఫేజ్ పనులు పూర్తయ్యాయి. కాగా ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో 6.21 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు చేపట్టిన థర్డ్ ఫేజ్ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి.తెలంగాణ ఏర్పడిన తరువాత గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పదేళ్ల కాలం పాటు దేవాదుల థర్డ్ ఫేజ్ పనులు నత్తనడకన సాగగా.. ఇప్పుడిప్పుడే చివరి దశకు చేరుతున్నాయి. కాగా థర్డ్ ఫేజ్ కింద ములుగు జిల్లా రామప్ప చెరువు నుంచి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ వరకు రూ.1410 కోట్లతో టన్నెల నిర్మాణం చేపట్టారు. మొదట 54.88 కిలోమీటర్ల మేర దీనిని తవ్వాలని నిర్ణయించగా.. ఈ మేరకు హెచ్సీ, మెయిల్ కంపెనీలు జాయింట్ వెంచర్ లో పనులు దక్కించుకున్నాయి. అనంతరం సబ్ లీజ్ పై కోస్టల్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు పనుల బాధ్యతను అప్పగించారు.వాస్తవానికి ఈ టన్నెల్ పనులు కూడా 2011 డిసెంబర్ నాటికే పూర్తి కావాల్సి ఉంది. కానీ హనుమకొండ జిల్లా శాయంపేట మండలం చలివాగు ప్రాజెక్టు వద్ద టన్నెల్ కు బుంగపడి లోపలికి నీళ్లు చేరడంతో ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, బీఆర్ఎస్ సర్కార్ పనులను కోస్టల్ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నుంచి మేఘా సంస్థకు అప్పగించడంతో అప్పటి నుంచి పనులు ఆగుతూ సాగుతూ నడుస్తున్నాయి.దేవాదుల ఎత్తిపోతల ఎత్తిపోతల పథకం థర్డ్ ఫేజ్ లో భాగంగా హసన్ పర్తి మండలం దేవన్నపేట వద్ద పంప్ హౌజ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఏళ్ల తరబడి ఆగుతూ సాగుతూ వచ్చిన పనులు ఎట్టకేలకు చివరి దశకు ఉన్నాయి. ఈ పంప్ హౌజ్ వద్ద రెండు షాఫ్ట్ లు నిర్మించారు. అందులో ఒక దాంట్లో వాటర్ స్టోరేజీ చేసి, రెండో దాని నుంచి మూడు మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు పంప్ హౌజ్, సర్జ్ పూల్ వర్క్స్ కంప్లీట్ అయ్యాయి.భూగర్భ జలాలు ఎండుతుండటం, వేసవి ప్రభావం వల్ల జనగామ జిల్లాలో చాలావరకు పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్ట్ థర్డ్ ఫేజ్ లోని దేవన్నపేట పంప్ హౌజ్ వద్ద పనులు పూర్తయిన ఒక మోటార్ నైనా ప్రారంభించాలని నిర్ణయించుకుంది రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక హెలీక్యాప్టర్ లో వచ్చి, స్థానిక స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇతర నేతలతో కలిసి పంప్ హౌజ్ లో మోటార్ ను ప్రారంభించేందుకు ప్రయత్నం చేశారు.

# నల్గొండలో బర్డ్ ఫ్లూ కలకలం

నల్గొండ, మార్చి 24, తెలంగాణలో మరొకసారి బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ఫామ్లోని కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిందని అధికారులు నిర్ధారించారు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలోని ఒక కోళ్ల ఫామ్లోనూ.. 500 కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకి మృతి చెందాయి, దీంతో 52 వేల కోళ్లు, 17 వేల కోడి గుడ్లు, 85 టన్నుల దానాను భూమిలో పూడ్చిపెటినట్టు అధికారులు వెల్లడించారు. బర్డ్ ఫ్లూ కారణంగా నష్టాల్లో కూరుకుపోతున్నామని.. కోళ్ల ఫారం యజమానులు, మాంసం వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.ఇటీవల సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోనూ బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. దీంతో అధికారులు అలర్ట్ అయి.. నివారణ చర్యలు చేపట్టారు. రైతులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బర్డ్ ఫ్లూ అనేది ఏవియన్ ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల వచ్చే ఒక ఇన్ఫెక్షన్. ఇది ప్రధానంగా పక్షులను ప్రభావితం చేస్తుంది. కానీ కొన్నిసార్లు మనుషులకు కూడా సోకుతుంది. బర్డ్ ఫ్లూ లక్షణాలు సాధారణ ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయి, కానీ కొన్ని సందర్భాల్లో మరింత తీవ్రంగా ఉంటాయి.జ్వరం.. సాధారణంగా 100ీఈ (38ీఅ) కంటే ఎక్కువ ఉంటుంది. పొడి దగ్గు లేదా రక్తంతో కూడిన దగ్గు కూడా రావచ్చు. గొంతులో మంట, నొప్పిగా ఉంటుంది. కండరాల నొప్పులు, శరీరం మొత్తం నొప్పులు వస్తాయి. తీవ్రమైన తలనొప్పి వస్తుంది. ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. కడుపులో వికారం, వాంతులు అవుతాయి. విరేచనాలు అవుతాయి. కళ్లు ఎర్రబడతాయి. నీరు కారుతాయి. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో బర్డ్ ఫ్లూ న్యుమోనియా, శ్వాసకోశ వైఫల్యం, ఇతర ప్రాణాంతక సమస్యలకు దారితీయవచ్చు.

# మట్టి కుండనే కదా అని లైట్ గా తీసుకోకండి.

-మట్టి కుండ లో నీరు తాగటం వల్ల ఎన్నో ప్రయోజనాలు



మట్టి కుండనే కదా అని లైట్ గా తీసుకోకండి.మట్టి కుండ లో నీరు తాగటం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.అయుర్వేద నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం కుండలోని నీటిని వినియోగించడం వలన జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది. ఈ నీటివలన శరీరంలోని టెస్టోస్టెరాన్ స్థాయి పెరుగుతుంది.ఫ్రిడ్జ్ కు బదులు మట్టికుండలోని నీరు మనకు అవసరమైనంత చల్లగా ఉండటంతోపాటు పలు ప్రయోజనాలను అందిస్తుంది. ఆరోగ్యానికి కూడా ఈ నీరు తాగడం అత్యుత్తమం.కుండలో నీళ్ళు త్రాగితే అల్కలైన్ అనే పదార్ధం ఉంటుంది ఇది శరీరంలో అనవసరపు గ్యాస్ ని బయటకు తరిమేసి శరీరంలో మరియు పొట్టలోని చల్లదనం ఇస్తుంది.కుండలోని నీరు సహజసిద్ధంగా చల్లబడుతుంది. అందుకే ఈ నీరు శరీరానికి హాని చేయదు. జలుబు దగ్గు గొంతు నొప్పి ఇవేం రావు. అలాగే చల్లగా నిరు కూడా త్రాగిన తృప్తి ఉంటుంది.జలుబు,దగ్గు మరియు గొంతు నొప్పి ఫ్రిడ్జ్ లో నీళ్ళు త్రాగగానే వెంటనే జలుబు వచ్చేస్తుంది, కాని కుండ లోని నిరు త్రాగితే ఎంతో చల్లగా మరియు దాహం తీరుతుంది.ఫ్రిజ్లోని నీరు తాగడంతో వచ్చే గొంతు సమస్యలు కుండలోని నీటితో తలెత్తవు. చల్లటి ఫ్రిజ్ నీరు తాగితే గొంతు సమస్యలు, జలుబు రావటానికి అవకాశం ఉంది.పిల్లలకి మరియు పెద్దలకి వడదెబ్బ నుండి రక్షణ ఇస్తుంది. ఇది మట్టి తో చెయ్యడం వల్ల దానిలో ఎంతో చలవ చేసే పదార్ధం ఉంటుంది. వడదెబ్బ నుండి రక్షణ ఇస్తుంది.అలాగే శరీరం వేడి ఎక్కకుండా ఉష్ణోగ్రత పెంచకుండా ఉంటుంది. ఫ్రిజ్లోని నీటి కన్నా కుండలోని నీరు ఆరోగ్యదాయకం. ఇది శరీర ఉష్ణోగ్రతను తగిన స్థాయిలో నిలిపివుంచుతుంది.

## భారీగా పెరుగుతున్న జీవన ప్రమాణాలు

హైదరాబాద్, మార్చి 24,పెరుగుతున్న టెక్నాలజీతోపాటు.. జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయి. మరోవైపు కంపెనీలు కూడా ఉద్యోగులకు మంచి వేతనాలే ఇస్తున్నాయి. కూలి రేట్లు కూడా భారీగానే పెరిగాయి. ఈ నేపథ్యంలో జీవన ప్రమాణం పెరుగుతోంది.భారతదేశంలో జీవన వ్యయం(లివింగ్ కాస్ట్) పెరుగుతోంది. అత్యాధునిక సౌకర్యాలు, నిత్యావసర వస్తువుల ధర పెరుగుదల, అద్దెలు, పెట్రోల్ ధరలు, రవాణా చార్జీలు.. ఇలా చెప్పుకుంటూ పోతే.. ప్రతీ ధర పెరిగింది. మరోవైపు వేతనాలు కూడా పెరిగియి. దీంతో మనుషుల జీవన ప్రమాణం కూడా గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లో ఎక్కువగా ఉంటుంది. లివింగ్ కాస్ట్ ఎక్కువగా ఉన్న నగరాలు సాధారణంగా మెట్రోపాలిటన్ నగరాలు, ఆర్థిక కేంద్రాలుగా పరిగణించబడతాయి. ఇవి గృహ ఖర్చులు, రవాణా, ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాల ఆధారంగా నిర్ణయించబడతాయి. దేశంలో లివింగ్ కాస్ట్ ఎక్కువగా ఉన్న కొన్ని ప్రధాన నగరాలు ఇక్కడ ఉన్నాయి.ముంబైభారతదేశ ఆర్థిక రాజధానిగా పిలవబడే ముంబైలో గహ ఖర్చులు (రెంట్, రియల్ ఎస్టేట్ ధరలు) చాలా ఎక్కువ. ఇక్కడ జీవనశైలి, రవాణా, వినోద ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇది దేశంలోనే అత్యంత ఖరీదైన నగరంగా పరిగణించబడుతుంది.న్యూ ఢిల్లీరాజధాని నగరంగా, ఢిల్లీలో గృహ ఖర్చులు, రవాణా, మరియు జీవన సౌకర్యాలు ఖరీదైనవి. ఇక్కడ అధునాతన సౌకర్యాలు, విద్యా సంస్థలు, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటం వల్ల జీవన వ్యయం పెరుగుతుంది.బెంగళూరుఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందిన బెంగళూరులో గత కొన్నేళ్లలో జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. అద్దెలు, రవాణా, ఆహార ఖర్చులు ఇక్కడ ఎక్కువగా ఉంటాయి, ముఖ్యంగా ఐటీ ప్రాంతాలైన వైట్‌ఫీల్డ్, కోరమంగళలలో జీవన ప్రమాణం చాలా ఎక్కువ.చెన్నైదక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటైన చెన్నైలో గృహ ఖర్చులు, జీవన సౌకర్యాలు సాపేక్షంగా ఎక్కువ. ఇది వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా ఉండటం వల్ల ఖర్చులు పెరుగుతాయి.హైదరాబాద్ఐటీ, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్‌లో జీవన వ్యయం ఇటీవలి సంవత్సరాల్లో పెరిగింది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో అద్దెలు, జీవన ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి.పూణేవిద్యా, ఐటీ, మరియు తయారీ రంగాలకు కేంద్రంగా ఉన్న పూణేలో జీవన వ్యయం క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ అద్దెలు, రవాణా, జీవనశైలి ఖర్చులు గణనీయంగా ఉంటాయి.కోల్‌కతాతూర్పు భారతదేశంలోని ప్రధాన నగరమైన కోల్‌కతాలో జీవన వ్యయం ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే కొంత తక్కువ అయినప్పటికీ, ఇటీవలి అభివృద్ధి వల్ల ఖర్చులు పెరుగుతున్నాయి.విశ్లేషణ ఇలా..ఆర్థిక రాజధాని ముంబై, దేశ రాజధాని న్యూ ఢిల్లీ సాధారణంగా అగ్రస్థానంలో ఉంటాయి, ఎందుకంటే ఇవి ఆర్థిక, రాజకీయ కేంద్రాలు మరియు జనాభా సాంద్రత ఎక్కువ. బెంగళూరు మరియు హైదరాబాద్ వంటి ఐటీ నగరాలు ఉద్యోగ అవకాశాలు మరియు ఆధునిక జీవనశైలి వల్ల ఖరీదైనవిగా మారాయి. ఈ నగరాల్లో జీవన వ్యయం ప్రాంతం, జీవనశైలి, మరియు వ్యక్తిగత ఎంపికలపై ఆధారపడి మారవచ్చు.

## టన్ను మామిడి రూ.1.22 లక్షలు

వరంగల్, మార్చి 24, వేసవి వచ్చేసింది?! దీంతో తెలుగు రాష్ట్రాల్లో మామిడపండ్ల సీజన్ మొదలైపోయింది. ఇప్పటికే కోతకు వచ్చిన పంటను? మార్కెట్లకు తరలిస్తున్నారు. పలుచోట్ల విక్రయాలు కూడా కొనసాగుతున్నాయి. అయితే ఇందులో బంగినపల్లి మామిడికి మంచి పేరు ఉంటుంది. మామిడిలో ఎన్నో రకాలు ఉన్నప్పటికీ? బంగినపల్లికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందేస్థానికం నుంచి ప్రపంచం వరకు బంగినపల్లి మామిడిపండ్లు ఎగుమతి చేస్తుంటారు. అయితే గురువారం వరంగల్ లోని ఎనుమాముల ముసలమ్మకుంటలో నూతన మామిడి మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బంగినపల్లి మామిడి రికార్డ్ ధర పలికింది.జిల్లా కలెక్టర్ తో పాటు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా మార్కెట్ లో నిర్వహించిన వేలంలో వ్యాపారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇందులో బంగినపల్లి మామిడికి టన్ను రూ.1.22 లక్షల వరకు పలికింది. ఈ సీజన్ లోనే కాదు మార్కెట్ చరిత్రలోనే ఇంత ధర పలకటం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.

# తెలంగాణలో ఎన్డీయే... ఎంట్రీ...

హైదరాబాద్, మార్చి 24, (న్యూస్ పల్స్)పాత నినాదాన్ని తెరపైకి తీసుకొస్తున్నారా? మళ్లీ చంద్రబాబు పేరు ప్రస్తావించడం దేనికి సంకేతం? తెలంగాణలో ఎన్డీఏ కూటమి బలపడుతుందని ఆయన భావిస్తున్నారా? ఏపీలో చంద్రబాబు గెలుపునకు కూటమి కారణమని ఆయన ఎందుకు అన్నారు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏదైనా వ్యూహం లేకుండా కెసిఆర్ అలా మాట్లాడరు. పైగా తెలంగాణలో చంద్రబాబు రాజకీయం చేయడం లేదు. అటువంటి చంద్రబాబు ప్రస్తావన కెసిఆర్ తీసుకొచ్చారంటే తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం మాత్రం ఉంది. తాను ఒంటరిగా అధికారంలోకి వస్తానని చెప్పారు. అదే సమయంలో చంద్రబాబు కూటమి కట్టడం ద్వారా అధికారంలోకి వచ్చారని చెప్పారు. దీని వెనకే అసలు అనుమానం కలుగుతోంది.కెసిఆర్ పదేపదే చంద్రబాబు ప్రస్తావన ఎందుకు తీసుకొస్తున్నారు అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. తెలంగాణలో చంద్రబాబు రాజకీయాలు చేయడం లేదు. కనీసం తన పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదు. మరి ఎందుకు కేసీఆర్ చంద్రబాబు జపం చేస్తున్నారు? ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న కూడా ఇదే. అయితే కెసిఆర్ లో ఒక భయం కనిపిస్తోంది. తెలంగాణలోనూ ఎన్డీఏ యాక్టివ్ అవుతుందన్న ఆందోళన ఆయనలో ఉంది. ఏపీలో కూటమి ప్రస్తావన తీసుకొచ్చారు అంటే.. రేపు తెలంగాణలో అదే కూటమి వస్తే తన పరిస్థితి ఏంటనేది ఆయన ఆందోళనగా తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పడుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఈ కూటమిలోకి కెసిఆర్ ఎంట్రీ ఉండదు. దానికి కారణం చంద్రబాబు. అందుకే ఆయన ఒక గట్టు కట్టుకుంటున్నారు. ముందుగానే కారణాలను అన్వేషిస్తున్నారు.కెసిఆర్ ది ఉద్యమ పార్టీ. తెలంగాణఉద్యమం ఆ పార్టీకి రక్షణ కవచంలా పనిచేసింది. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల మద్దతు ఆ పార్టీకి ఉండేది. అయితే స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత.. కెసిఆర్ పాలన చూసిన తర్వాత తెలంగాణ ఓటర్ల ప్రాధాన్యతలు మారిపోయాయి. ఫలితంగా బిఆర్ఎస్ ఓటు బ్యాంకు తగ్గిపోతూ వచ్చింది. చివరకు పార్లమెంట్ ఎన్నికల నాటికి అది డిపాజిట్లు కోల్పోయే పరిస్థితికి చేరింది. బలంగా ఉన్నారనుకున్న ఉత్తర తెలంగాణలో దారుణ పరిస్థితి ఎదురయింది. బలంగా లేని దక్షిణ తెలంగాణలో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇలాంటి సమయంలో ఎన్డీఏ కూటమి ఏర్పడితే మాత్రం ఆ రెండు ప్రాంతాల్లో పట్టు సాధించడం ఖాయం. కెసిఆర్ లో కూడా అదే భయం కనిపిస్తోంది. దానిని గుర్తించి కెసిఆర్ చంద్రబాబు పేరు పదేపదే ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.ంంంతాను ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వస్తానని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అలెర్ట్ చేశారు. ఏపీలో ఎన్డీఏ కూటమి సక్సెస్ అయింది. తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తే కాంగ్రెస్ పార్టీతో జత కలిసేందుకు చంద్రబాబు హింట్ ఇచ్చినట్లు అయింది. ఇప్పటికే చెన్నై వేదికగా డీ లిమిటేషన్ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీతో పాలుపంచుకున్నారు కేటీఆర్. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని ఒక ఆప్షన్ గా ఎంచుకున్నారు. సో ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అన్నట్టు.. కెసిఆర్ చంద్రబాబుపై కామెంట్స్ కూడా అలానే ఉన్నాయి.

## ముఖ గుర్తింపు అటెండెన్స్ ప్రక్రియ విరమించుకోవాలి

- హేచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి

పెద్దపల్లిప్రతినిధి: రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పని చేసే ఉద్యోగుల ముఖ గుర్తింపు జియో అటెండెన్స్ సిస్టమ్ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్- 1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి. రాజశేఖర్, ఎ శ్రీనివాస్, రమేష్ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైద్య ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మొబైల్ ఎనేబుల్డ్ ఫేషియల్ అథెంటిఫికేషన్ అండ్ జియో ఫీల్డ్ హాజరు అమలు చేయుట కు ఉద్యోగుల వివరాల సేకరణకు విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ సిస్టం మొదటగా ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, పల్లె దావఖాన, బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, పలు ఇనిస్టిట్యూషన్లలో ఈ సిస్టం అమలు చేయడం వలన క్షేత్ర స్థాయి ఉద్యోగుల సమయం వృదా చెయ్యడం తప్ప ప్రభుత్వానికి మరేలాంటి ప్రయోజనం లేదన్నారు. దీంతో ఉద్యోగులకు తగిన సమయం సరిపడక, ఆరోగ్య కార్యక్రమా ల అమలుకు బంగం కలిగే ప్రమాదం లేకపోలేదన్నారు. వెంటనే విరమించుకోచాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, ఆశావర్కర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తూన్నారని, ఏటా పెరిగిపోతున్న ఆరోగ్య కార్యక్రమాలతో క్షేత్రస్థాయి సిబ్బంది పని ఒత్తిడికి గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశావర్కర్లకు కనీస ఫిక్సుడు వేతనాల అమలు, రెగ్యూలర్ నియామకాలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చే వెయిటేజీ, ఉద్యోగుల పదోన్నతులు వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపో యి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హేచ్ -1 యూనియన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల సాధనకు కృషిచేస్తుందన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఆరెల్లి లక్ష్మణ్, కార్యదర్శిగా నాగభూషణం, కోశాధికారిగా సీతారమయ్య, అడ్వజర్ గా మేరీ సంపూర్ణ, మరో 30 మందితో జిల్లా కమిటి ఏర్పాటు చేశారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి రాజశేఖర్, రాష్ట్ర నాయకులు ఏ. శ్రీనివాసు, శ్రీనివాస్, వినిత్ లు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, రమేష్, చంద్రమౌళీ, వైద్య ఉద్యోగులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నకిరేకల్ పదో తరగతి పేపర్ లీక్

- విద్యా వ్యవస్థపై మాయని మచ్చ"

నల్డోండ మార్చి 24,నల్గొండ జిల్లా నకిరేకల్లో పదో తరగతి పరీక్ష పత్రం లీక్ అంశం విద్యా వ్యవస్థపై మరోసారి చెరగని మచ్చగా నిలిచింది. ఈ ఘటనలో 12 మంది పై కేసులు నమోదు చేసారు. ఒక విద్యార్థిని రెండు సంవత్సరాల పాటు డిబార్ చేయబడింది.నల్గొండ జిల్లా నకిరేకల్ లో పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే పదవ తరగతి తెలుగు పేపర్ లేకేజి వ్యవహారం వెలుగులోకివచ్చింది."మార్చి 24, 2024 న నకిరేకల్లో పదో తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీక్ కావడం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగించింది. పరీక్ష ప్రారంభమైన కొన్ని నిమిషాలకే పేపర్ బయటకు రావడం విద్యా వ్యవస్థపై అనుమానాలు రేకెత్తించింది. ఈ ఘటన నకిరేకల్లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి లీక్ అయింది. దీనికి బాధ్యుడైన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించకపోవడం, కట్టుదిట్టమైనా నిఘా వున్నా పేపర్ ఎలా లీక్ అయ్యింది అనే దానిపైన అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.అసలు ఈ లీకేజీ ఎలా జరిగింది? ఎక్కడి నుండి మొదలైంది? అసలు సూత్రధారులు ఎవరు? ఈ విషయాలన్నీ రాబట్టేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఘటనపై పోలీసులు 12 మంది పై కేసులు నమోదు చేశారు. అందులో 6 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. అరెస్టైన వారిలో ప్రైవేట్ స్కూల్ టీచర్ గునుగుంట్ల శంకర్, జిరాక్స్ సెంటర్ నిర్వాహకుడు బ్రహ్మదేవర రవిశంకర్, చిట్ల అశోక్, బండి శ్రీను, చిట్ల శివ, ఒక బాలుడు ఉన్నారు. మిగిలిన నిందితుల్లో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అలాగే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు అధికారులు, సిబ్బందిపై విద్యాశాఖ చర్యలు చేపట్టింది. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను పరీక్ష విధుల నుంచి తొలగించింది. ఒక ఇన్విజిలేటర్ సుధారాణి ని సస్పెండ్ చేసింది.ఈ లీకేజీకి సంబంధించి నకిరేకల్ మండల విద్యాధికారి ఎం. నాగయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రశ్నాపత్రాన్ని బయటకు తెచ్చిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని నకిరేకల్ ఎంఈఓ ఎం. నాగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

## బోయిన్ పల్లిలో చోరీ

హైదరాబాద్,నెల క్రితం తన తల్లి మృతి చెందడంతో స్వగ్రామానికి కార్యక్రమాల నిమిత్తం వెళ్లిన అంజిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగిన ఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయిన్ పల్లి లోని సంచారపురి కాలనీలో నివాసం ఉంటున్న అంజిరెడ్డి ఇంట్లో తాళాలు పగలగొట్టిన దుండగుడు బీరువాలో ఉన్న 24 తులాల బంగారంతోపాటు, ఒక కిలో వెండి ఆభరణాలు, 12 నగదు అపహరించుకొని పరారయ్యాడు. ఈనెల 17వ తేదీన మెదక్ లోని చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామానికి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లినట్లు ఇంటి యజమాని అంజిరెడ్డి తెలిపారు. ఈరోజు ఉదయం ఇంట్లో అద్దెకు ఉంటున్న వారు ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి తనకు సమాచారం అందించారని తెలిపారు. ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన బంగారు ఆభరణాలతో పాటు నగదు అపహరణకు గురైందని గుర్తించి పోలీసులకు అంజిరెడ్డి సమాచారం అందించారు.

# కేసీఆర్ ధీమా....ఏంటీ



హైదరాబాద్, మార్చి 24, మళ్లీ నేనే సీఎం.. రాస్కో సాంబా.. అంటూ గబ్బర్‌సింగ్ రేంజ్‌లో డైలాగులు కొడుతున్నారు కేసీఆర్. ఫాంహౌజ్‌లో తనను కలిసిన బీఆర్ఎస్ నాయకుల ముందు మాటల గారడీ చేస్తున్నారా? కేడర్‌ను కాపాడుకునేందుకు తనదైన స్టైల్‌లో కన్ఫ్యూజ్ చేస్తున్నారా? మాయల మరాఠీ, టక్కుటమారం విద్యలు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ చెప్పే ముచ్చట్లు.. ఆయన ముచ్చట తీర్చేనా?కేసీఆర్ లేటెస్ట్ కామెంట్స్ పొలిటికల్‌గా కాక రేపుతున్నాయి. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు సీఎం అయ్యేవారే కాదని.. తాము మాత్రం సింగిల్‌గా పవర్‌లోకి వస్తామని చెప్పారు. ఆనాడు మోదీ తన మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆరోపించారు. బెల్లం ఉన్న దగ్గరికే ఈగలు వస్తాయని.. ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు.కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కస్సున లేచారు. బీఆర్ఎస్ కార్యకర్తలను ఊహాలోకంలో ఉంచండి.. మీరేమో ఫాంహౌజ్‌లోనే ఉండండి అంటూ సెటైర్లు వేశారు. మీరు ఎన్ని కలలు కన్నా.. అధికారంలోకి రావడం అసంభవం అని తేల్చి చెప్పారు సీతక్క.అటు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం గులాబీ బాస్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని.. కేసీఆర్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు. సింగిల్‌గానే కాదు.. కేసీఆర్ బీజేపీతో జతకట్టినా గెలవలేరని.. మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీదేనని తేల్చి చెప్పారు. ఫాంహౌజ్‌లో ఉండి కేసీఆర్ ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సృష్టించిన ఆర్థిక విధ్వంస పునాధుల మీద.. రైజింగ్ తెలంగాణను పునర్ నిర్మిస్తున్నామని కాంగ్రెస్ చీఫ్ తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. కుటుంబం కోసం తెలంగాణ ప్రయోజనాలను పదేళ్ల పాటు ప్రధాని మోదీ ముందు తాకట్టు పెట్టారని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్.రాజకీయ విమర్శలు ఎలా ఉన్నా.. కేసీఆర్ వైఖరి మాత్రం ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీకి రాకున్నా, ప్రజల్లోకి వెళ్లకున్నా.. ఫాంహౌజ్‌లో మకాం వేసి రాజకీయ మంటలు రాజేసే ప్రయత్నం గట్టిగా చేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. మళ్లీ గెలుస్తామని.. తాను మరోసారి ముఖ్యమంత్రి అవుతానంటూ.. కేసీఆర్ మైండ్ గేమ్ అడుతున్నారని అంటున్నారు. అమావాస్యకో, పున్నమికో.. ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు పార్టీ నేతలను రప్పించుకోవడం.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇవ్వడం కేసీఆర్‌కు రొటీన్ ప్రోగ్రామ్‌గా మారింది.కాంగ్రెస్‌లో ఏదో అయిపోతోంది.. అన్నివర్గాల్లో వ్యతిరేకత వస్తోంది.. అంటూ ఫేక్ ప్రచారాన్ని ప్రజలపై బలంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెబుతున్నారు. ఈ కుట్రను గుర్తించే.. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా చేస్తున్న ఫేక్ ప్రచారంపై ఫైర్ అవుతున్నారు. దోచుకుని దాచుకున్న బ్లాక్ మనీతో కేటీఆరే ఇదంతా చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కేటీఆర్ సోషల్ మీడియాలో.. కేసీఆర్ ఫాంహౌజ్‌లో.. ఇద్దరూ కలిసి రేవంత్ సర్కార్‌ను బద్నామ్ చేసే కుతంత్రం అమలు చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు కాక మీదున్నాయి. మళ్లీ తానే సీఎం అవుతానంటూ కేసీఆర్ చేస్తున్న ఈ కామెంట్స్ మైండ్ గేమ్ మినహా మరోటి కాదని.. బీఆర్ఎస్‌కు అంత సీన్ లేదని.. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమేనని తేల్చిచెబుతున్నారు హస్తం నేతలు.

## నయీమ్ ఆస్తులపై అక్రమార్కుల కన్ను

నల్గొండ, మార్చి 24, నయీమ్ ఎప్పుడో ఎన్‌కౌంటర్‌లో పోయాడు. కానీ.. అతను సంపాదించిన అక్రమాస్తులు అలాగే ఉన్నాయి. ఇప్పుడు.. నయీమ్ పేరుపై ఉన్న అక్రమ భూములపై కొందరి కన్నుపడింది. సిట్ విచారణతో.. నయీమ్‌కు సంబంధించిన భూముల్ని ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. కానీ.. కొందరు బడాబాబులు అధికారులతో కలిసి.. ఆ భూముల్ని రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారుస్తున్నారు. ఇప్పుడు మీరు చూస్తున్న ఈ వెంచర్.. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేటలోనిది. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా పేరిట భారీ హోర్డింగులు పెట్టి.. 222 ఎకరాల లే అవుట్ అంటూ ప్రకటనలిస్తున్నారు. అయినా.. అధికారులు పట్టించుకోవట్లేదు.1991లో ఎస్వీఎస్ రియల్ పేరుతో.. 108 ఎకరాల స్థలం ఇది. తర్వాత.. విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వాళ్లు కొనుగోలు చేసి.. 222 ఎకరాల మెగా లేఅవుట్‌గా డెవలప్ చేశారు. ప్లాట్లు అమ్మేస్తున్నారు. అక్కడున్న పరిస్థితుల్ని తెలుసుకోగా.. కేవలం 108 ఎకరాల భూమి మాత్రమే లేఅవుట్‌కి సంబంధించింది. సర్వే నెంబర్ 12, 13, 14లో ఉన్న 56 ఎకరాలు నయీమ్ పేరిట ఉన్న భూములు. అదేవిధంగా సర్వే నెంబర్ 17, 18లో 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇలా.. మొత్తంగా 80 ఎకరాల భూముల్ని.. అక్రమంగా వెంచర్‌లోనే కలిపేశారు.108 ఎకరాలున్న లేఅవుట్‌ని.. 222 ఎకరాలుగా చూపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని బిగ్ టీవీ వెలుగులోకి తీసుకురావడంతో.. హోర్డింగుల్లో 222 ఎకరాలు కనబడకుండా కవర్ చేశారు. విజయవాడ హైవే నుంచి వెంచర్‌లోకి వేసిన రోడ్డుకు.. 30 ఫీట్ల వరకే పర్మిషన్ ఉంది. అడ్డదారిలో.. 60 ఫీట్ల రోడ్డు కోసం పర్మిషన్ తెచ్చుకోవడం కూడా చర్చనీయాంశంగా మారింది.విజయ్ జేబీ ఇన్‌ఫ్రా వెంచర్ వ్యవహారాన్ని..యాదాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై సీరియస్‌గా స్పందించిన అధికార యంత్రాంగం.. ఆర్డీవోతో విచారణ జరిపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి.. లే అవుట్ కేవలం 108 ఎకరాలు మాత్రమేనని చెబుతున్నారు. జనాన్ని మోసం చేసేలా.. 222 ఎకరాలుగా చూపుతూ.. ప్రభుత్వ భూమిని కాజేయాలని చూసిన విజయ్ం జేబీ ఇన్‌ఫ్రాపై చర్యలు తీసుకుంటామంటున్నారు.నయీమ్ పేరిట ఉన్న భూములు నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ.. కొందరు బడా వ్యాపారులు రాజకీయ పలుకుబడితో, అధికారుల అండదండలతో కలిసి అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పోసాని తర్వాత విడదల రజనీ...?

గుంటూరు, మార్చి 24,మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కేది ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజనీతో పాటు అప్పటి గుంటూరు ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు.లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7,



7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్ల మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు.కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మిబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు. జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.భయపడను...లొంగనుతనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు.

# జగన్ దారి ఎటూ...



కాకినాడ, మార్చి 24, వైఎస్ జగన్ రాజకీయంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏపీలో తన పార్టీ పరిస్థితి మాత్రమే కాదు. జాతీయ స్థాయిలో ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలన్న దానిపై ఆయనకు స్పష్టత లేకుండా పోయింది. ఓ వైపు ఎన్డీఏ కూటమి కాదనేసింది. ఇండియా కూటమి రమ్మంటోంది. కానీ ?యన మాత్రం ధైర్యం చేయలేకపోతున్నారు.దక్షిణాదికి నియోజకవర్గాల పునర్విభజన విషయంలో అన్యాయం జరుగుతోందన్న వాదనతో నిర్వహించిన సమావేశానికి డీఎంకే నుంచి ప్రతినిధులు వచ్చి జగన్ ను కలిశారు. అప్పట్లో వారికి వస్తామా లేదా అన్న సమాచారం ఏమీ చెప్పలేదు. చివరికి వెళ్లలేదు. అయితే సన్నిహిత పార్టీగా గుర్తింపు ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ సమావేశంలో పాల్గొంది. కేటీఆర్ హాజరయ్యారు. కానీ జగన్ మాత్రం వెళ్లలేదు. స్టాలిన్ తో జగన్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. 2019లో జగన్ ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రుల్లో ఒకరు . అయినా స్టాలిన్ పిలుపునకు జగన్ స్పందించలేదు. కొద్ది నెలల కిందట జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేస్తే .. ఆయనకు మద్దతు ఇవ్వడానికి ఇండియా కూటమిలోని పార్టీల నేతలందరూ వచ్చారు. టీడీపీపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం ఇండియా కూటమికి ఏ విషయంలోనూ మద్దతు ప్రకటించడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. గతంలో పార్లమెంట్ లో ఏ విషయంలోనూ కాంగ్రెస్ కూటమిని సమర్థించలేదు సరి కదా ఇప్పుడు స్టాలిన్‌తో భేటీకి కూడా దూరంగా ఉన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందా లేదా అన్న అభిప్రాయాన్ని చెప్పడానికి కూడా భయపడుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఢిల్లీలో స్టాలిన్ సమావేశం జరుగుతున్న సమయంలో జగన్ ప్రధానికి ఓ లేఖ రాశారని వైసీపీ వర్గాలు మీడియాకు సమాచారం ఇచ్చాయి. వచ్చే ఏడాది (2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలి. ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కల ప్రకారం డీలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుంది. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడండి అని లేఖలో మోదీని కోరారు. సమావేశానికి వెళ్లకుండా.. బీజేపీని సంతృప్తి పరిచిన ఆయన మోదీకి లేఖ రాసి.. ఆ సమాచారాన్ని స్టాలిన్ కు పంపి.. వారినీ సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారు. జగన్ తమ వైపే ఉన్నారని కనిమొళి కూడా ప్రకటించారు. అయితే రాజకీయాల్లో ఇలా రెండు పడవలపై చేసే ప్రయాణం మనకకే దారి తీస్తుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. జగన్ ఏదో ఓ కూటమి వైపు మొగ్గితే మంచిదని అంటున్నారు. ఎన్డీఏతో కలిసే అవకాశాలే ఉండనప్పుడు బీజేపీ చల్లని చూపుల కోసం ప్రయత్నించడం రాజకీయంగా నష్టం జరుగుతుందని అంటున్నారు.

# ఇక నో బ్యాగ్ డే

విజయవాడ, మార్చి 24, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పుస్తకాల మోతకు స్వస్తి పలికేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రస్తుతం ప్రతి నెల మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తుండగా... ఇకపై దీనిని ప్రతి శనివారం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో బ్యాగ్ డేను అమలు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారుప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అందులో భాగంగానే 'నో బ్యాగ్ డే' అమలు చేస్తోంది. ఆ రోజు విద్యార్థులకు క్విజ్లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు. నో బ్యాగ్ డే వల్ల విద్యార్థులకు కలుగుతున్న ప్రయోనాలపై వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపిన విశేషాలతో కూడిన వీడియోను లోకేశ్ షేర్ చేశారు. అయితే ఈ నిర్ణయాన్ని పలువురు నెటిజన్లు సైతం అభినందిస్తున్నారు. ఇదిలాఉండగా.. ప్రస్తుతం నెలలో మూడో శనివారం నో బ్యాగ్ డేగా అమలు చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల అది సరిగా అమలు కావడం లేదనే విమర్శ ఉంది. ఈ ఏడాది జనవరిలో మంత్రి నారా లోకేష్ పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై జరిగిన సమీక్షలో పాఠశాలల్లో ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల కోసం కో కరిక్యులమ్ రూపొందించాలని కూడా మంత్రి నారా లోకేష్ అధికారులను కోరారు.విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడం, బడి అంటే భయాన్ని పోగొట్టడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న మంత్రి నారా లోకేష్ జనవరి నెలలో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి విద్యార్థులకు కో కరిక్యులం యాక్టివిటీస్ రూపొందించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను మంత్రి అప్పుడు ఆదేశించారు. ఈ ఆదేశాలు అమలైతే ప్రతి శనివారం విద్యార్థులు పాఠశాలకు పుస్తకాల బరువులతో వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉన్నత పాఠశాల స్థాయి చదువుల కోసం విద్యార్థులు పుస్తకాల రూపంలో అధిక బరువులను మోస్తున్న పరిస్థితి. వారంలో ఆరు రోజులు విద్యార్థులకు ఏకధాటిగా తరగతులు నిర్వహిస్తారు. ఆదివారం రోజు సెలవు దినం కావడంతో, ఆరోజున విద్యార్థులు తమకు అప్పగించిన హోంవర్క్ పూర్తి చేసే పనిలో ఉంటారని చెప్పవచ్చు. అలాగే తమకు దొరికిన కొద్ది సమయంలో ఆటపాటలకు సమయాన్ని కేటాయిస్తారు.

# కొరకురాని కొయ్యిగా కొలికపూడి



విజయవాడ, మార్చి 24, నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే వంద ఆరోపణలు ఆయన ఎదుర్కొన్నారు. అది కూడా ప్రత్యర్థుల నుంచి కాదు. సొంత పార్టీ నేతలు, కూటమి పార్టీల నాయకుల నుంచి ఆయన ఆరోపణలు ఎదుర్కొనడం టీడీపీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు మార్లు పంచాయతీ కొలికిపూడి వివాదాలపై చేయడం, క్రమశిక్షణ కమిటీ ముందు హాజరు కావడం వంటివి జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు హెచ్చరించినా కొలికపూడి శ్రీనివాసరావు వైఖరిలో మార్పు రావడం లేదు. వరస వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు తానే నియోజకవర్గంలో మోనార్క్ లాగా వ్యవహరిస్తుండటంతో పార్టీ పెద్దలు కూడా ఏమీ చేయలేక, చర్యలు తీసుకోలేక చేతులెత్తేస్తున్నట్లే కనపడుతుంది. చాలా రోజుల తర్వాత తిరువూరు నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించింది. అయితే ఆ విజయం సాధించామన్న ఆనందం మాత్రం పార్టీ నేతలు, శ్రేణుల్లో కొలికపూడి శ్రీనివాసరావు మిగల్చడం లేదు. ఎన్నికయిన నాటి నుంచి ప్రతిదీ వివాదమే. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆయన పోస్ట్ చేస్తున్న వీడియోలు కూడా వైరల్ గా మారడంతో పార్టీ పెద్దలు అక్షింతలు వేశారు. బెల్ట్ షాపులంటూ దాడులు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా నిర్వహించడంతో పాటు రహదారులపై కూర్చుని నిరసన వ్యక్తం చేయడం వంటి వాటిపై పార్టీ నాయకత్వం విచారణకు ఆదేశించింది. అదే సమయంలో ఒక దళిత మహిళను అవమానించారంటూ ఆమె ఆత్మహత్యాయత్నం చేయబోవడంతో అది కాస్తా పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తిరువూరు నుంచి టీడీపీలోని ఒక వర్గం వచ్చి నేరుగా చంద్రబాబు నాయుడును కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అప్పుడే చంద్రబాబు నాయుడు కొలికపూడిని హెచ్చరించారు. అమరావతి రాజధాని కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారన్న ఏకైక కారణంతోనే పార్టీ నేతలను పక్కన పెట్టి కొలికపూడి శ్రీనివాసరావుకు టిక్కెట్ ఇస్తే గెలిచిన తర్వాత తమకు ఇబ్బందిగా మారారంటున్నారు టీడీపీ నేతలు. కొలికపూడి తన వైఖరిని మార్చుకోకపోతే పార్టీ నియోజకవర్గంలో తీవ్రంగా నష్టపోతుందని కూడా వారు చెబుతున్నారు తాజాగా జనసేన పార్టీకి చెందిన తిరువూరు నేత ఒకరు కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు కొలికపూడి సుపారీ ఇచ్చారని కూడా జనసేన నేత ఆరోపణలు చేయడంతో పాటు కొలికపూడి శ్రీనివాసరావు అనేక అవినీతి పనులకు పాల్పడుతున్నారని, అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించడం ఇప్పుడు కూటమికి ఇబ్బందికరంగా మారింది. స్థానిక టీడీపీ నాయకత్వంతో పడకపోవడం, కూటమి నేతలను కొలికపూడి కలుపుకుని పోకుండా తనకు ఇష్టమున్న వాళ్లకే పదవులు కట్టబెడుతుండటం వంటి కారణాలతోనే ఆయన వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికైనా కొలికపూడి శ్రీనివాసరావు తన వైఖరి మార్చుకోకుంటే తిరువూరులో పార్టీ మరింత ఇబ్బదుల్లో పడే అవకాశముందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# విశాఖ మేయర్ పై అవిశ్వాసం..?

విశాఖపట్టణం, మార్చి 24, గ్రేటర్ విశాఖ మేయర్ పీఠం కైవసం చేసుకోవడానికి కూటమి నేతలు స్కెచ్ వేశారు. కలెక్టర్ ను కలిసి మేయర్ హరి కుమారిపై అవిశ్వాస నోటీసు ఇచ్చిన కూటమి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. వైసీపీ తరపున మేయర్ గా ఉన్న గొలగాని వెంకట హరికుమారిపై అవిశ్వాసం పెట్టేందుకు కూటమి కార్పొరేటర్లు కొంత కాలంగా సన్నాహాలు చేసుకుంటున్నారు. వైసీపీకి చెందిన కనీసం ముప్పై మంది కార్పొరేటర్లు ఇప్పటికే పార్టీ ఫిరాయించారు. మొత్తం 99 మంది కార్పొరేటర్లు ఉన్న కార్పొరేషన్ లో ఇప్పుడు వైసీపీకి పాతిక మంది కార్పొరేటర్లు కూడా లేరు. అయినా మేయర్ పీఠాన్ని నిలబెట్టుకుంటామని కొత్త ఇంచార్జ్ కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధీమాగా ఉన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం మొదటి సారి ఎన్నికైన తర్వాత నాలుగేళ్ల వరకూ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం లేదు. ఇప్పుడు మేయర్ పదవి కాలం నాలుగేళ్లు పూర్తయింది ఇప్పటికే పార్టీలో చేరిన వారు.. కూటమి కార్పొరేటర్లు కలిసి మేయర్ ను దింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ప్రస్తుత మేయర్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. మేయర్ అభ్యర్థిగా కూటమి తరపున ఎవరిని ఖరారు చేయాలన్నదానిపై చర్చలు జరుపుతున్నారు. విశాఖ మేయర్ పీఠం వైసీపీ నుంచి జారిపోవడం ఖాయంగా ఉంది. అయితే అమర్నాథ్, కన్నబాబులకు పార్టీ హైకమాండ్ మాత్రం వార్నింగ్ ఇచ్చింది. కార్పొరేటర్లను జారిపోకుండా చూసుకుని కూటమికి షాక్ ఇవ్వాలని ఆదేశించింది. దాంతో వారిద్దరూ తమ శక్తికి మించి ప్రయత్నిస్తున్నారు. కానీ వారి మాటల్ని కార్పొరేటర్లు వినే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తు బలం ప్రకారం శాఖపట్నం, అనకాపల్లి కూటమి తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలుపుకుని 109 ఓట్లకుగాను, కూటమి బలం 73కు చేరింది. సీపీఐకి చెందిన స్టాలిన్, ముత్తంశెట్టి కూతురు కూటమికే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.విశాఖలో వైసీపీకి ముఖ్య నేతలు ఉన్నారు. మండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న బొత్స సత్యనారాయణ ఇంచార్జ్ గా లేకపోయినా ఉత్తరాంధ్ర సీనియర్ నేతగా... విశాఖ ఎంపీ స్థానానికి ఆయన భార్యతో పోటీ చేయించిన వ్యక్తిగా ఆయన బాధ్యత తీసుకుని మేయర్ పీఠం చేజారకుండా చేయాల్సి ఉంది.

# స్వామి వారితో పెట్టుకుంటే అంతే

అనంతపురం, మార్చి 24, అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలో ఉన్న పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సిబ్బంగదిచేతివాటం ప్రదర్శించారు. భక్తులు హుండీలో వేసిన నగల మూటను తస్కరించే ప్రయత్నం చేశారు. అయితే వారి ప్లాన్ బెడిసి కొట్టి.. నగలమూటను తిరిగి హుండీలో వేయాల్సి వచ్చింది. ఈ ఘటన కలకలం రేపింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వేలూరు రంగయ్య అనే వ్యక్తి భార్యతో కలిసి పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామిని గతేడాది దర్శించుకున్నారు. డిసెంబర్ ఏడో తేదీన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వేలూరు రంగయ్య దంపతులు.. మొక్కులు చెల్లించుకున్నారు. రూ.8లక్షల విలువైన నగలను మూట కట్టి ఆలయ హుండీలో వేశారు.అయితే పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అధికారులు ఇటీవల హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. మార్చి 18వ తేదీన ఈవో రమేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సమయంలో కొంతమంది సిబ్బంది.. హుండీలోని ఈ నగలమూటను గుర్తించారు. నగలను కాజేయాలనే దుర్బుద్ధితో మూటను దాచి పెట్టారు. మొత్తం హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యాక.. ఈ నగల మూటను పంచుకోవాలని ఆలయ సిబ్బంది పక్కాగా ప్లాన్ వేసుకున్నారు. అయితే కథ అడ్డం తిరిగింది.పంపకాల్లో తేడా రావటంతో సీన్ రివర్సైంది.ఈలోపే నగల మూట మాయమైందనే విషయం బయటకు వచ్చింది. వేలూరు రంగయ్య దంపతులు ఆలయ పూజారి ఎదుటే హుండీలో నగల మూట వేశారు. అయితే లెక్కించేటప్పుడు నగలమూట కనిపించకపోవటంతో నగలు మాయమయ్యాయనే విషయం బయటకు వచ్చింది. దీనికి తోడు పంపకాల సమయంలో తేడా రావటంతో.. ఏం చేయాలో పాలుపోక సిబ్బంది బుధవారం రాత్రి నగల మూటను తీసుకువచ్చి తిరిగి హుండీలో వేశారు. గురువారం ఆలయ అధికారులు ఈ విషయాన్ని గుర్తించారు. ఆలయ హుండీలో వేసిన నగల మూటను చోరీ చేసేందుకు యత్నించడంపై భక్తులు మండిపడుతున్నారు.ఈ ఘటనపై ఏపీ దేవాదాయశాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.పెన్నహోబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయం పెన్నా నది ఒడ్డున కొలువై ఉంది. ఈ ఆలయానికి ఎంతో చారిత్రక ప్రాముఖ్యత ఉంది. ఐదు అడుగుల మూడు అంగుళాల లక్ష్మీ నరసింహస్వామి పాదముద్రపై ఈ ఆలయాన్ని నిర్మించారు.

## మహనీయుల జయంతి నిర్వహణ కమిటీ ఎన్నిక


పెద్దపల్లి ప్రతినిధి:మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎన్నుకున్నారు. ఇందులో ఉత్సవ కమిటీ చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావును ఏకగ్రీవం చేసుకోగా, కన్వీనర్లుగా బొంకూరి కైలాసం, మాటూరి దుర్గయ్య, కుక్క చంద్రమొగిలిలను ప్రకటించు కున్నారు. కాగా ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, 11న మహాత్మా జ్యోతి రావు పూలె, 14న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించేందుకు జయంతి ఉత్సవ కమిటీ నియామకం చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుమ్మరి అంజయ్య, కుక్క చంద్రమొగిలి, మాటూరి దుర్గయ్య, మహేష్, కండె కరుణాకర్, అరకిల్ల లక్ష్మన్, కల్వల మల్లేష్, నేర్వెట్ల రామస్వామి, కాంపెల్లి చంద్రశేఖర్, కాంపెల్లి మల్లేష్,చంటి గణపతి, రామిళ్ల శారద, దేవయ్య, దుస్సా అశోక్, జనగామ జనార్దన్, కల్వల రాజేష్, ఎనగందుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కువగా ఆవలింతలు వస్తున్నాయా? ఇవి ఎలాంటి ఆరోగ్య సమస్యలకు సంకేతమో తెలుసా?



ఆవలింతలు మనందరికీ అనుభవమే.మన శరీరంలోని సహజ ప్రక్రియలలో ఒకటి. ఇవి సాధారణంగా నిద్ర వస్తున్నప్పుడు, బోర్ కొట్టినప్పుడు, అలసట వంటివాటికి సంకేతంగా వస్తుంటాయి. ఎదుటివారు ఆవలిస్తుంటే మనకు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది ఒక సహజమైన శారీరక చర్య. కానీ, ఒక్కోసారి ఎక్కువగా ఆవలింతలు రావడం వెనుక కొన్ని కారణాలు ఉంటాయి. అవేంటో తెలుసుకుందాం. ఆవలింతలు ఎందుకు వస్తాయి? ఆవలింత అనేది ఒక సహజమైన శ్వాసకోశ చర్య. ఇది సాధారణంగా నోరు తెరిచి, లోతుగా గాలి పీల్చుకుని, నెమ్మదిగా వదలడం. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, తరచుగా అధికంగా ఆవలింతలు వస్తుండటం ఆరోగ్య సమస్యల గురించి సంకేతమివ్వవచ్చు. నిద్ర – అలసట: నిద్రలేమి, అలసట లేదా మగతగా ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శరీరం విశ్రాంతి తీసుకోవాలని సంకేతం చేస్తుంది. శరీరానికి తగినంత విశ్రాంతి లేనప్పుడు, మెదడు, శరీరం నెమ్మదిస్తాయి, దీనివల్ల ఆవలింతలు వస్తాయి. బోరు కొట్టడం : బోర్ కొట్టినప్పుడు లేదా నిస్తేజంగా ఉన్నప్పుడు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది మెదడును ఉత్తేజపరచడానికి ఒక మార్గం. ఆవలింతలు మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి సహాయపడతాయి, ఇది మనల్ని మరింత అప్రమత్తంగా ఉంచుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: కొత్త పరిశోధనల ప్రకారం, ఆవలింతలు మెదడును చల్లబరచడానికి సహాయపడతాయి. శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఆవలింతల ద్వారా చల్లని గాలి పీల్చడం వల్ల మెదడు ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామం చేసినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా రావడానికి ఇది ఒక కారణం. రైలు బోగీలో ఒంటరిగా యువతి, కన్నేసిన కామాంధుడు । ఇతరులు ఆవలింతలు వేయడం చూసినప్పుడు మనకు కూడా ఆవలింతలు రావడం సహజం. ఇది సానుభూతి, సామాజిక బంధంతో ముడిపడి ఉంటుంది. ఇతరుల భావోద్వేగాలను గుర్తించడంలో, ప్రతిస్పందించడంలో మనకున్న సహజ సామర్థ్యం వల్ల ఇది జరుగుతుంది. వైద్య పరిస్థితులు: కొన్నిసార్లు, ఎక్కువగా ఆవలింతలు రావడం కొన్ని వైద్య పరిస్థితులకు సంకేతం కావచ్చు, ముఖ్యంగా ఇతర లక్షణాలు కూడా ఉంటే. కొన్ని వైద్య పరిస్థితులు ఆవలింతలను పెంచుతాయి: గుండె సమస్యలు: గుండె చుట్టూ రక్తస్రావం లేదా గుండెపోటు వంటి గుండె సమస్యలు ఉన్నప్పుడు, మెదడుకు రక్త ప్రవాహం తగ్గుతుంది. దీనివల్ల ఆవలింతలు వస్తాయి. ఒక్కోసారి మూర్ఛ వచ్చే ముందు లేదా మూర్ఛ సమయంలో కొందరికి ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. మెదడు కణితులు: మెదడులో కణితులు లేదా స్ట్రోక్ కారణంగా మెదడు దెబ్బతిన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. నాడీ సంబంధిత వ్యాధిలో, మెదడు, వెన్నుపాములోని నరాల కవచం దెబ్బతింటుంది. ఇది ఆవలింతలను పెంచుతుంది. వాగస్ నాడి అనేది మెదడు నుండి శరీరంలోని అనేక భాగాలకు వెళ్లే ఒక పెద్ద నాడి. ఈ నాడి ఉద్దీపన చెందినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఇది వికారం, వాంతులు మరియు గొంతు నొప్పి వంటి సమస్యలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. మందులు: కొన్ని యాంటిడిప్రెసెంట్స్, యాంటిహిస్టామైన్స్ మరియు నొప్పి నివారణ మందులు వంటి కొన్ని మందులు దుష్ప్రభావాలుగా ఆవలింతలను పెంచుతాయి. ఎప్పుడు ఆందోళన చెందాలి? సాధారణంగా ఆవలింతలు ప్రమాదకరమైనవి కావు. కానీ, మీరు తరచుగా, ఎక్కువగా ఆవలింతలు వేస్తుంటే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం . విపరీతమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, గుండె దడ, తల తిరగడం, బలహీనత, శరీర భాగాలలో తిమ్మిర్లు ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# మూడు రోజులు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉంటే ఏం జరుగుతుందో తెలుసా..?



స్మార్ట్‌ఫోన్‌లు ఆధునిక జీవితంలో ఒక ముఖ్యమైన భాగమయ్యాయి. వాటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అయితే కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కనెక్ట్ చేయడానికి సహాయపడతాయి.ఫోన్ కాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, సోషల్ మీడియా ద్వారా సులభంగా ఇతరులతో సంభాషించవచ్చు. అయితే స్మార్ట్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వ్యసనంగా మారవచ్చు. వరుసగా మూడు రోజుల పాటు దూరంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత నిరంతర నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌ల నుండి విముక్తి లభిస్తుంది.ఒత్తిడి, ఆందోళన స్థాయిలు తగ్గుతాయి.మనస్సు ప్రశాంతంగా, ఏకాగ్రత పెరుగుతుంది. మెరుగైన నిద్ర స్క్రీన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను తగ్గిస్తుంది.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల నిద్ర హార్మోన్ల ఉత్పత్తి మెరుగుపడుతుంది.గాఢమైన, ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. కంటి ఆరోగ్యం దీర్ఘకాలం స్క్రీన్ చూడటం వల్ల కళ్ళు పొడిబారడం, దృష్టి మందగించడం వంటి సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల కళ్ళకు విశ్రాంతి లభిస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యం తక్కువ కదలిక, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల శారీరక శ్రమ పెరుగుతుంది.శరీరం చురుకుగా ఉంటుంది. !" సామాజిక సంబంధాలు ఫోన్ లేకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎక్కువ సమయం గడపవచ్చు.వ్యక్తిగత సంబంధాలు బలపడతాయి.సంతోషంగా ఉంటారు. ఉత్పాదకత పెరుగుదల ఏకాగ్రత మెరుగుపడటం వలన పనిలో ఉత్పాదకత పెరుగుతుంది.సృజనాత్మకత పెరుగుతుంది.మానసిక ఆరోగ్యంమానసిక స్థితి మెరుగుపడుతుంది.నిరాశ, కుంగుబాటు వంటివి తగ్గుతాయి.

# ఇలా చేస్తే చాలు ..గర్భం వద్దన్నా వచ్చేస్తోంది..!

ఈ రోజుల్లో పది మంది పెళ్లయిన జంటల్లో ఇద్దరు, ముగ్గురిలో సంతానం గురించి బాధపడుతున్న వారే దర్శనం ఇస్తున్నారు. సంతానం కోసం డాక్టర్ల చుట్టూ తిరుగుతూ.. డబ్బుతో పాటు, తమ విలువైన సమయాన్ని కూడా వృథా చేసుకుంటున్నారు. చిన్న చిన్న చిట్కాలతో ఈ సంతనోత్పత్తి సమస్యకు చెక్ పెట్టవచ్చు. మనం తినే ఆహార అలవాట్లను మార్చుకుంటే ఈజీగానే గర్భం దాల్చే అవకాశాలు లేకపోలేదు. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారం మీ సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలకు మీ ఆహారంలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మీకు గర్భం దాల్చడానికి మరింత అవకాశం ఉంటుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలలో ఇవి ఉన్నాయి: ఆకుకూరలు: ఆకుకూరలు విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి అండోత్సర్గం మరియు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆకుకూరలలో పాలకూర, బ్రకోలి, కాలే, మెంతులు మీ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తాయి. పుచ్చకాయలు మీ మూడ్‌ను పెంపొందిస్తాయి. పండ్లు: పండ్లు ఫోలిక్ యాసిడ్, విటమిన్ అ మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి గర్భస్రావం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పండ్లలో నారింజ, యాపిల్, బెర్రీలు మరియు దానిమ్మపండు ఉన్నాయి. తృణధాన్యాలు: తృణధాన్యాలు ఫైబర్, మినరల్స్ మరియు విటమిన్లకు మంచి మూలాలు, ఇవి హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. తృణధాన్యాలలో బ్రౌన్ రైస్, క్వినోవా, బార్లీ మరియు గోధుమ ఉన్నాయి. ప్రోటీన్: ప్రోటీన్ అండాలు, మాంసం, చేపలు, పప్పులు మరియు గుడ్లు వంటి ఆహారాల నుండి లభిస్తుంది. ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చేపలు, బీన్స్, గింజలు మరియు నట్స్ వంటి ఆహారాల నుండి లభిస్తాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చడం ద్వారా మీ సంతానోత్పత్తిని మెరుగుపరచడానికి మీరు చర్య తీసుకోవచ్చు. అదనంగా, ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మద్యం మరియు పొగతాగడం వంటి అలవాట్లను నివారించడం ద్వారా మీరు మీ సంతానోత్పత్తిని మెరుగుపరచవచ్చు.




# ప్రపంచంలో అత్యంత ఖరీదైన పండు ఏదో తెలుసా..?



పండ్లు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్ వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి, ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. మార్కెట్‌లో చాలా రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండుగా యుబారి కింగ్ మెలోన్ నిలిచింది. ఈ పండు జపాన్‌లో మాత్రమే దొరుకుతోంది. యుబారి కింగ్ పుచ్చకాయ జపాన్ లోని హ్వొక్కైడో ద్వీపంలోని యుబారిలో పండించే ఒక రకమైన పుచ్చకాయ. ఇది దాని తీపి రుచి, పరిపూర్ణ ఆకారం మరియు అధిక ధరకు ప్రసిద్ధి చెందింది. యుబారి కింగ్ మెలోన్ ప్రత్యేకతలు యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా మరియు నునుపైన చర్మంతో ఉంటాయి.లోపల గుజ్జు నారింజ రంగులో మరియు చాలా తీపిగా ఉంటుంది.దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.ఈ పండును చుగెన్ (జపాన్ లో బహుమతులు ఇచ్చే సంప్రదాయం) సందర్భంగా బహుమతిగా ఇస్తారు.ఈ పుచ్చకాయ యొక్క ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు.ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి. పుచ్చకాయను కంటాలౌప్ మరియు బర్ఫ్‌స్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు.ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగష్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి.2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది. ఇవే కాకుండా ప్రపంచంలో ఖరీదైన పండ్ల జాబితాలో మియాజాకి మామిడి, రూబీ రోమన్ ద్రాక్ష, డెన్సుకే పుచ్చకాయ వంటివి ఉన్నాయి.






# జెర్సీ ఏడుపు సినిమా కాదు!



సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ నిర్మించిన మ్యాడ్ స్క్వేర్ మార్చి 28న రిలీజ్ కానున్న విషయం తెలిసిందే. ప్రమోషన్స్ లో భాగంగా నిర్మాత నాగ వంశీ, డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ ను సంగీత్ శోభన్ ఇంటర్వ్యూ చేశాడు. ఈ ఇంటర్వ్యూలో నాగ వంశీ మ్యాడ్ స్క్వేర్ గురించి మరియు పలు ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకున్నాడు. ఇంటర్వ్యూలో భాగంగా సంగీత్ శోభన్, నిర్మాత నాగవంశీని ఎందుకు సప్తసాగరాలు దాటి లాంటి శాడ్ సినిమాలు నచ్చవని చెప్తుంటారు మీరు అని అడిగాడు. దానికి నాగవంశీ చాలా స్పష్టంగా క్లారిటీ ఇచ్చాడు. జీవితంలో ప్రతి ఒక్కరికీ కష్టాలుంటాయి. కష్టాలు, బాధలు లేని మనిషే ఉండదని, ఒకవేళ ఉంటే వాళ్లు మనుషులు కాదు దేవుళ్లే అని చెప్పాడు. తమ కష్టాలన్నింటినీ మర్చిపోయి రెండు గంటల పాటూ ఎంజాయ్ చేయడానికి సినిమాకు వస్తే మనం సినిమాతో నవ్వించాలి లేదంటే తమ ఫేవరెట్ హీరోలను చూపించి వారికి హై మూమెంట్స్ ఇవ్వాలి తప్పించి సినిమాల్లో కూడా మనం కష్టాలనే చూపించి, వారి బాధలనే చూపిస్తుంటే వాళ్లు ఎంజాయ్ చేసేదేముందనిపిస్తుందని, అందుకే తనకు శాడ్ సినిమాలు నచ్చవని నాగవంశీ చెప్పాడు. అలా అనుకున్నప్పుడు జెర్సీ ఎంటర్టైనింగ్ సినిమా కాదు కదా, ఒక ఫెయిల్యూర్ మ్యాన్ కథను ఎందుకు చూపించారు అని సంగీత్ అడగ్గా దానికి నాగవంశీ సమాధానం చెప్పాడు. అందరూ జెర్సీ సినిమాను శాడ్ సినిమా శాడ్ ఎండింగ్ అనుకుంటారు కానీ క్లైమాక్స్ లో కొడుకు వచ్చి చెప్తాడు, మా నాన్న ఫెయిల్యూర్ కాదు, చనిపోతానని తెలిసి కూడా ఫైట్ చేసి గెలిచాడని గర్వంగా చెప్తాడు. ఇండియన్ టీమ్ కు సెలెక్ట్ అయిన ఓ సక్సెస్‌ఫుల్ పర్సన్ కథలానే జెర్సీని చూపించామని, ఆడియన్స్ కూడా అదే హై లో థియేటర్ నుంచి బయటికొస్తారని నాగవంశీ చెప్పాడు. నాగవంశీ జెర్సీ గురించి చెప్పిన ఈ మాటలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఒక చిన్న క్రైమ్ స్టోరీని లింక్ చేశామని, అందులో ఎలాంటి లాజిక్ ఉండదని, రేపు సినిమా చూశాక రివ్యూల్లో ఆ క్రైమ్ కథలో లాజిక్ లేదని రాస్తారేమో, దాన్ని కేవలం కథలో మరికొంత కామెడీని జెనరేట్ చేయడానికే పెట్టాం తప్పించి అందులో ఎలాంటి లాజిక్స్ లేవని ముందే చెప్తున్నానని నాగవంశీ తెలిపాడు.

# ప్రభాస్ కి అన్నయ్య అతడే అయితే సంచలనమే!


పాన్ ఇండియాలో ప్రభాస్ ఎంత పెద్ద స్టార్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. అతడి కటౌట్ కూడా అలాంటిం దే. అందుకే ఇండియాలో ఎంత మంది స్టార్లు ఉన్నా? ప్రభాస్ మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. అతడు పాన్ ఇండియాకి కనెక్ట్ అవ్వడానికి కూడా ప్రధాన కారణం ఆ కాటౌట్ కూడా ఒకటి.' సాహో' చిత్రం సౌత్ లో ఫెయిలైనా నార్త్ మార్కెట్ లో మాత్రం సంచలన వసూళ్లు రాబట్టినప్పుడు మరోసారి డార్లింగ్ స్టామినా ఏంటన్నది అర్దమైంది. అటుపై 'సలార్', 'కల్కి 2898' లాంటి బ్లాక్ బస్టర్లతో మరింత స్ట్రాంగ్ అయ్యాడు. ఇప్పుడా భారీ కటౌట్ తో సంచలన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' చిత్రానికి రంగం సిద్దం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రభాస్ కాఫ్ గా కనిపించనున్నాడు. సందీప్ మార్క్ యాక్షన్ థ్రిల్లర్ ఇది. ఇందులో నెక్స్ట్ లెవల్ యాక్షన్ ఉంటుందని ఇప్పటికే హింట్ కూడా ఇచ్చేసాడు. మరి అలాంటి కంటెంట్ లో సంజయ్ దత్ కూడా భాగమైతే ఎలా ఉంటుంది? అందులోనూ ప్రభాస్ కి అన్నయ్య పాత్రలో ఖల్ నాయక్ కనిపిస్తే ఇంకెలా ఉంటుంది? వెండి తెరపై అది అద్భుతమే కదా. ఇప్పుడా ఛాన్స్ తీసుకోవడానికి సందీప్ రెడ్డి వంగా సిద్దంగా ఉన్నట్లు సన్నిహితుల సమాచారం. ప్రభాస్ కి అన్నయ్య పాత్రలో సంజయ్ దత్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ప్రభాస్



వయసు..కటౌట్ ఆధారంగా సంజయ్ దత్ అయితే పక్కాగా సరితూగుతాడని సందీప్ భావిస్తు న్నాడుట. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇప్పటికే సంజయ్ దత్ సౌత్ సినిమాల్లో నటించడం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. 'కేజీఎఫ్' లో విలన్ గా నటించాడు. 'లియో', 'డబుల్ ఇస్మార్ట్' లోనూ నటించాడు. ఈ చిత్రాలు సౌత్ లో ఆయనకు మంచి క్రేజ్ ని తీసుకొచ్చినవే.


# బిజినెస్ మేనేజ్మెంట్ కోసం వచ్చిన భాగ్యశ్రీ...!

గత ఏడాది రవితేజతో కలిసి 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన భాగ్యశ్రీ బోర్సే మంచి గుర్తింపు దక్కించుకుంది. టాలీవుడ్‌లో మొదటి సినిమా ఫ్లాప్ అయినా అందంతో అందరి దృష్టిని ఆకర్షించింది. టాలీవుడ్‌కి మరో మంచి హీరోయిన్ దొరికింది అనిపించుకుంది. మిస్టర్ బచ్చన్ ఫలితంతో సంబంధం లేకుండా ఏకంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకు జోడీగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమాను చేసే అవకాశం దక్కించుకుంది. విజయ్ దేవరకొండ హీరోగా రూపొందుతున్న 'కింగ్డమ్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సే మరోసారి తన అదృష్టం పరీక్షించుకునేందుకు రెడీ అవుతోంది. కింగ్డమ్ హిట్ అయితే భాగ్యశ్రీ టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. మహారాష్ట్రలో పుట్టిన భాగ్యశ్రీ బోర్సే చిన్న వయసులోనే ఫ్యామిలీతో కలిసి సౌత్ ఆఫ్రికా వెళ్లింది. నైజీరియాలోని లాగోస్‌లో భాగ్యశ్రీ చదువుకుంది. బిజినెస్ మేనేజ్మెంట్ చేయడం కోసం ఇండియాకు వచ్చిన భాగ్యశ్రీ బోర్సే మోడలింగ్‌పై ఆసక్తిని కనబర్చింది. పలు యాడ్‌లలో నటించిన భాగ్యశ్రీకి డైరీ మిల్క్ చాక్లెట్ యాడ్ మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ యాడ్‌తో వచ్చిన గుర్తింపుతో బాలీవుడ్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అక్కడ నుంచి టాలీవుడ్‌లో ఈ అమ్మడు అడుగు పెట్టింది. మొత్తానికి బిజినెస్ మేనేజ్మెంట్ చేసేందుకు సౌత్ ఆఫ్రికా నుంచి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే మోడలింగ్‌పై ఆసక్తితో యాడ్స్‌లో నటించి, అటు నుంచి ఏకంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. హరీష్ శంకర్ ఈమెను ఒక యాడ్‌లో చూసి రవితేజకు జోడీగా నటింపజేశాడని సమాచారం. రవితేజ సరసన నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ, ఆ సినిమా సక్సెస్ కాకపోవడంతో ఎక్కువ ఆఫర్లు రాలేదు. అయితే విజయ్ దేవరకొండతో ఈమె కలిసి నటిస్తున్న కింగ్డమ్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఇటీవల విడుదలైన టీజర్ చెప్పకనే చెబుతోంది. కింగ్డమ్ సినిమా కనుక సూపర్ హిట్ అయితే కచ్చితంగా టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ భాగ్యశ్రీ బోర్సే బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. కింగ్డమ్ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో భారీ ఎత్తున విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంతో మంది హీరోయిన్స్ ఇండస్ట్రీలో చాలా కష్టపడి ఎంట్రీ ఇస్తారు. అంతకు ముందు అవకాశాల కోసం చాలా కష్టాలు పడుతారు. కానీ భాగ్యశ్రీ మాత్రం అనూహ్యంగా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. బిజినెస్ మేనేజ్మెంట్ కోసం ఇండియాకు వచ్చిన భాగ్యశ్రీ మోడలింగ్‌పై ఆసక్తిని కనబర్చడం, ఆ తర్వాత సినిమాల్లో పిలిచి మరీ అవకాశాలు ఇవ్వడం అదృష్టం గా భావించవచ్చు. అదే అదృష్టంతో కింగ్డమ్ హిట్ అయితే భాగ్యశ్రీ భాగ్యరేఖ మారినట్లే అనే అభిప్రాయంను సినీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. భాగ్యశ్రీ ముందు ముందు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమె అందాన్ని అభిమానించే వారు అంటున్నారు.





# మోహన్‌లాల్.. ఏకంగా ప్రభాస్ రికార్డునే కొట్టేశాడు



మలయాళ సినిమాల్లో మోహన్‌లాల్ పేరు చెప్పగానే ఈమధ్య ఎక్కువగా గుర్తొచ్చే చిత్రం 'లూసీఫర్'. ఆ పొలిటికల్ థ్రిల్లర్ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా సీక్వెల్ 'ఎల్2: ఎంపురాన్' మరింత పవర్ఫుల్ కాన్సెప్ట్‌తో థియేటర్లకు వస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా టీజర్, ట్రైలర్ అన్ని భాషల్లో మంచి స్పందన తెచ్చుకున్నాయి. విడుదలకు ముందే భారీ అంచనాలు ఏర్పడుతున్న ఈ సినిమాపై ఇప్పుడు ఆసక్తికర రికార్డులు నమోదవుతున్నాయి. తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో డబ్ అయినా ఈ సినిమా మలయాళం మార్కెట్‌లో మాత్రం అసలైన రచ్చ చేస్తోంది. మోహన్‌లాల్‌కు కేరళలో ఉన్న ఫాలోయింగ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కానీ ఈసారి ఎల్2 సినిమా కోసం బుకింగ్‌లను చూసి ఇండస్ట్రీ మొత్తం షాక్ అయ్యింది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు బుక్ మై షోలో గంటకు పదివేలు టికెట్లు బుక్ కావడమే గొప్ప విషయం అనుకునేవారు. కానీ ఇప్పుడు టాప్ హీరోల సినిమాలు గంటల వ్యవధిలో లక్షల టికెట్లు అమ్ముడవుతున్నాయి. ఇందులో కొత్త రికార్డు బుక్ మై షోలో 'ఎల్2: ఎంపురాన్' క్రియేట్ చేసింది. రిలీజ్‌కు వారం ముందే బుకింగ్స్ ఓపెన్ అయినా, తొలి 24 గంటల్లోనే 6.28 లక్షల టికెట్లు అమ్ముడుపోయాయి. ఇదే బుక్ మై షో చరిత్రలో హయ్యెస్ట్ ప్రీ సేల్ రికార్డ్. గతంలో ప్రబాస్ నటించిన కల్కి 2898 ఏడీ మొదటి రోజు 3.41 లక్షల టికెట్లు మాత్రమే అమ్ముడవ్వగా, మోహన్‌లాల్ ఈ రికార్డును రెట్టింపు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ నెంబర్లు చూస్తుంటే మొదటి రోజు వసూళ్లు భారీగా వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమాపై మలయాళ ప్రేక్షకులతో పాటు ఇతర భాషల్లో కూడా ఆసక్తి ఉండటంతో దేశవ్యాప్తంగా పెద్ద రిలీజే జరుగుతోంది. మాస్, క్లాస్ ఆడియెన్స్ ఇద్దరినీ ఆకట్టుకునేలా రాజకీయ ఎలిమెంట్స్‌తో కూడిన స్క్రీన్‌ప్లే ఉండబోతోందన్న బజ్ ఉంది. మోహన్‌లాల్, పృథ్వీరాజ్ కాంబినేషన్‌లో రావడం, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ మ్యూజిక్, అద్భుతమైన విజువల్స్ ఈ సినిమాను గ్రాండ్‌గా నిలబెట్టబోతున్నాయి. ఇందులో మోహన్‌లాల్ నటన మరోసారి హైలెట్ అయ్యే నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న 'ఎల్2: ఎంపురాన్' ఇప్పుడు మలయాళ సినిమా మార్కెట్‌కు కొత్త హైప్ తెస్తోంది. బుకింగ్స్ ఈ రేంజ్‌లో ఉంటే.. రికార్డుల పరంపర మొదలైపోయిందనుకోవచ్చు. ఇక అసలైన పోరు విడుదల తేదీనే చూడాలి.

## ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు వినియోగించండి..

### ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య గుర్తింపు కార్డు..ఏఓ పవన్ కుమార్..




మార్చి 24,వెలుగోడు: మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను పరిశీలించిన ఏవో పవన్ కుమార్ ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి. వారు మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పథకాలకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కావున వ్యవసాయ భూములు కలిగిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రం వద్ద రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వెలుగోడు మండలంలోని గుంతకందాల వేల్పనూరు గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యం సమస్యను తగ్గించి, ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్టి మురారి, ఏపీఎం సుగుణపాల్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నజీర్ శ్రీనివాసులు కృష్ణస్వామి శివమ్మ రామయ్య తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శాంతినికేతన్ కరస్పాండెంట్ సుధాకర్ కు ప్రవేట్ పీఈటీలు ఘన సన్మానం...



నంద్యాల న్యూస్ :- నంద్యాల జిల్లా ఈనెల 23న స్థానిక రామకృష్ణ పిజి కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర క్రీడాభారతి సదస్సులో నంద్యాల ప్రవేట్ పీఈటీలు రాష్ట్ర ప్రవేట్ పాఠశాలల వైస్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నిక కాబడిన శుభ సందర్భంగా శాంతినికేతన్ కరస్పాండె సుధాకర్ కు నంద్యాల జిల్లా ప్రవేట్ పీఈటీలు మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత జి. రామకృష్ణారెడ్డి, రాజా చక్రవర్తి. ఓబులేష్. కిరణ్. లక్ష్మీకాంత్. పుల్లయ్య. రమేష్. తదితలి కార్యక్రమంలో పాల్గొన్నారు

## బడ్జెట్‌లో హైదరాబాద్‌కు కేటాయింపులు ఘనం.. నిధుల విడుదల మాత్రం శూన్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్, మార్చి 24: హైదరాబాద్ మహానగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా జరిగినప్పటికీ.. నిధులు విడుదల చేయడంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇతర పద్దులపై జరిగిన చర్చల సమయంలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం రూ.10 వేల కోట్లు కేటాయిస్తామని గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు కేటాయించి రూ.1200 కోట్లను మాత్రమే విడుదల చేశారని తెలిపారు. హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించి పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు ఇచ్చారని, ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో రూట్లను రద్దు చేశారని అన్నారు. మెట్రోకు రూ.1100 కోట్లు కేటాయిస్తే.. రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. మూసీ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు కేటాయిస్తే .. కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారని చెప్పారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో హంగామా చేస్తున్నారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు అడిగితే..రూ.3100 కోట్లే కేటాయించారని సభలో లేవనెత్తారు.

# మధ్యవర్తిత్వం చట్టం రచ్చబండ కు ప్రతిరూపం

కర్నూలు(విజయ సారథి):మధ్యవర్తిత్వ చట్టం 2023, వాణిజ్యపరమైన మరియు ఇతరత్రా వివాదాలను పరిష్కరించడానికి మరియు మధ్యవర్తిత్వ పరిష్కారం ఒప్పందాలను అమలు చేయడానికి మధ్యవర్తిత్వం, ప్రత్యేకించి సమస్థగత మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం మరియు సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది .ఇది మధ్యవర్తులను నమోదు చేయడానికి ఒక సంస్థను కూడా ఏర్పాటు చేస్తుంది. సంఘం మధ్య వర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. మరియు ఆన్లైన్ మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ చట్టంలో 11 అధ్యాయాలు, 10షెడ్యూల్డ్, 65 సెక్షన్లు ఉన్నాయి. దీన్ని ముఖ్య లక్షణాలు మరియు నిబంధనలు, సౌర మరియు వాణిజ్య వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వాన్ని ఒక ప్రాథమిక పద్ధతిగా ప్రోత్సహించడం సులభతరంచేయడం, దానిని మరింత అధికారిక, సమర్థవంతమైన, సామరస్య పూర్వక ప్రక్రియగా మార్చడం, వీటి పరిధి ,.ఈ చట్టం వాణిజ్యపరమైన, వాణిజ్యతర విషయాలతో సహా అనేక రకాల వివాదాలను కవర్ చేస్తుంది, వ్యాజ్యానికి మధ్యవర్తిత్వాన్ని డిఫాల్ట్ ఫ్రీ- కర్సర్ గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చట్టం స్వచ్ఛంద వ్యాజ్యానికి ముందు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. కోర్టు విచారణలను ఆశ్రయించే ముందు వివాదాలను పరిష్కరించుకోవడానికి పార్టీలను అనుమతిస్తుంది. మధ్యవర్తిత్వం పరిష్కార ఒప్పందాలు సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908 యొక్క నిబంధనలకు అనుగుణంగాతుది, కట్టుబడి మరియు అమలు చేయబడుతాయి. ఈ చట్టం మధ్యవర్తుల నమోదు కోసం ఒక సమస్థ అందిస్తుంది ఈ చట్టం మధ్యవర్తిత్వా నిధ్యహరణను పర్యవేక్షించడానికి మరియు ప్రక్రియలో ఏకరూపతను తీసుకురావడానికి మధ్యవర్తిత్వ మండల ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేస్తుంది...... పంచాయితీ జరుగుతుంది .అనే మాట వినగానే ఊళ్లోని జనమంతా రచ్చబండల దగ్గరకు చేరుతుంటారు .గొడవలను సర్ది చెప్పడం, వివాదాలను పరిష్కరించడం, అనాదిగా మన గ్రామ సీమల్లో సాగుతున్న వ్యవస్థ, గొడవ పడుతున్న ప్రత్యర్థి పక్షాల మధ్య ,గ్రామ పెద్ద లేదా, పెద్దల బృందం మధ్యవర్తిత్వం వహించి రాజీ కుదిర్చి సహయోద్య నెలకొల్పడమే ఈ వ్యవస్థ ప్రధానోద్దేశం,. తాజా పరిణామాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన మధ్యవర్తిత్వ (మీడియేషన్ )చట్టం 2023 ,అంతకు ముందుకు 2021లో తెచ్చిన మధ్యవర్తి పరిష్కార ప్రక్రియ ,రాజీ చట్టం ఈ దిశగా ఒక ముందంజ .తాజా చట్టానికి 1996 నాటి చట్టమే ప్రాతిపదిక ,కోర్టుల పని భారాన్ని తగ్గించే సంకల్పంతో సివిల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడానికి

## ప్రత్యర్థి పక్షాల మధ్య రాజీమార్గమే ప్రధాన సూత్రం

### కొమ్ముపాలెం శ్రీనివాస్ సామాజిక విశ్లేషకులు

తాజా చట్టాన్ని కేంద్రం ఇటీవలే నోటిఫై చేసింది. న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గించడమే సంకల్పం, కోర్టు వ్యాజ్యాలతో జరిగే అతిధి జాప్యం, వ్యయప్రయాసలకు అంతం ,కక్ష దారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం. కోర్టు ప్రమేయం లేని వివాదాల పరిష్కారమే లక్ష్యంగా, మధ్యవర్తిత్వం ఆవిర్భవించింది. ప్రత్యర్థి పక్షాల మధ్య రాజీ కుదిరిచ్చే ప్రక్రియ కూడా ఇదే, వివాదాల పరిష్కారంలో కోర్టుల్లో జరిగే అసాధారణ జాప్యం, అనవసర వ్యయాలకు అడ్డుకట్ట వేసి ,కక్షిదారులకు సాధ్యమైనంత సత్వరంగా న్యాయం అందించేందుకు మధ్యవర్తిత్వం, రాజీ చట్టాలు రూపొందుతూ వస్తున్నాయి. క్రిమినల్ సంబంధిత కానివి, కేవలం సివిల్ పరమైనవి ముఖ్యంగా ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిన ఒప్పంద వివాదాల పరిష్కారం ఈ చట్టం పరిధిలోకి వస్తుంది. కోర్టులో కేసు వేయాల్సిన పరిస్థితి ముందస్తుగా ఉభయ పక్షాలు పరస్పర అంగీకారంతో ఓ మధ్యవర్తి ద్వారా వివాద పరిష్కారం,చేసుకోవడానికి చట్టపరంగా వీలు కల్పించడమే ఈ చట్టం ప్రధానోద్దేశం. ఈ చట్టం ప్రకారం,మధ్యవర్తిత్వ ప్రక్రియను 108 రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ సంబంధిత పక్షాలు అంగీకరించని పక్షంలో ఈ గడువును మరో 180 రోజులు పొడిగించవచ్చు .మధ్యవర్తిత్వ పరిష్కార నిర్ణయాన్ని (అవార్డు) కోర్టులలో సవాలు చేయాలంటే, అవినీతి లేదా మోసం కారణాలపై మాత్రమే వివాదములోని పార్టీలకు అందుకు చట్టం వీలు కల్పిస్తుంది. మధ్యవర్తిత్వంలో ఇరుపక్షాలకు కుదిరిన ఒప్పం దంపై,మధ్యవర్తిత్వ అవార్డు కాపీని (నకలు పత్రాన్ని) స్వీకరించిన 90 రోజుల తర్వాత, న్యాయస్థానం మరోలా నిర్ణయిస్తే తప్ప, అవార్డును సవాలు చేయడం కుదరదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని కోర్టుల్లో మధ్యవర్తిత్వాన్ని ప్రవేశపెట్టాలని హైకోర్టు ఆదేశించిందని ఈమధ్య కాలంలో సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాలతో, మధ్యవర్తిత్తంపై న్యాయవాదులకు మరియు ఎన్జీవోలకు, ఐదు రోజులపాటు సాంకేతిక అంశాల పైన శిక్షణ తరగతులు నిర్వహించారు.

## ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల పనులు 100 శాతం పూర్తి:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా ప్రారంభించిన రోడ్ల నిర్మాణ పనులు వంద శాతం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ అండ్ బీ రోడ్లకు ఉన్న పాట్ హోల్స్ ను జిల్లాలో వంద శాతం పూర్తి చేయడం, అదే విధంగా పంచాయతీ రోడ్లకు సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సిసి రోడ్లను 96 శాతం పూర్తి చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని ఇందుకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశించిన 75 లక్షల పని దినాల లక్ష్యంలో ఇప్పటి వరకు 73 లక్షల పని దినాలు కల్పించామని... పెండింగ్లో ఉన్న లక్ష్యాన్ని అధిగమించి ఉపాధి వేతన దారులకు పనులు కల్పించడంలో ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నీటి కుంటలు,




పర్కులేషన్ ట్యాంక్స్, ఫిష్ ట్యాంక్స్ తదితర వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంత్రంలోగా మస్టర్ మొత్తాన్ని వంద శాతం పూర్తి అప్డేట్ చేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పి4 సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. అదే విధంగా జిఓఎంఎస్.37 ప్రకారం నియోజకవర్గ ప్లాన్ ఏర్పాటు ఏర్పాటు చేసేందుకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రీవెన్స్ కు వచ్చే వారి దరఖాస్తులను మండల స్థాయిలోనే పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లాలోని పట్టణాలలో ఉన్న ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పి4 సర్వేకు సంబంధించిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.శ్రీశైలంలో జరగు ఉగాది ఉత్సవాలకు సంబంధించి పెద్ద ఎత్తున కర్ణాటక నుండి ప్రజలు వస్తున్న సందర్భంగా మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ, ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కోవెలకుంట్ల, దొర్నిపాడు, గోస్పాడు మండలాల్లో పంట నష్టం అంచనాలను గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలని సంబంధిత తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలి

### ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ప్రసన్న కుమార్





లక్షెట్టిపేట:-- మార్చి 24 ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేయాలని లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కొండపర్తి ప్రసన్న కుమార్ సూచించారు. సోమవారం పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా కొండపర్తి ప్రసన్న వ్యవహరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలతో పాటు జర్నలిస్టుల ఐక్యతకు, హక్కుల రక్షణకు కృషి చేయాలన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండాలని దిశా, నిర్దేశం చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులు గా అల్లంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా చీకటి తిరుపతి, ఉపాధ్యక్షులుగా భైరం లింగన్న, సుద్దపల్లి వేణుగోపాల్, కోశాధికారిగా వేడి భాను చందర్, ప్రచార కార్యదర్శులుగా ఖాదీర్ ఖాన్, బోరె రమేష్, కట్ల శంకర్, సంయుక్త కార్యదర్శులుగా పెండెం రాజశేఖర్, ఫయాజోద్దీన్, శ్రీనివాస్ చీకటి సాయి కిరణ్, కోనేటి రాజు, సభ్యులుగా ఏనుముల తిరుపతి, మధు చారి, కోల సత్యం, తొగరు రాజుతో పాటు మరో పది మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

## వసతిగృహంలో విద్యార్థుల వేదన :వేల్పులగోపాల్



కోడుమూరు(విజయ సారథి):కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు నగరంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు ఏడు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులపై రెండు రోజుల క్రితం విచక్షణ రహితంగా దాడి చేసిన పదవ తరగతి చదువుతున్న కర్నూలు శరణ్ నగర్ కు చెందిన మహేష్ అనే విద్యార్థి వసతి గృహం నందు అడ్మిషన్ లేకున్నాను కొందరి నాయకుల సిఫార్సుతో వసతి గృహం నందు వుంటు తోటి విద్యార్థుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తుంటాడని వేష భాషలు మిగతా విద్యార్థుల కన్నా భిన్నంగా ఉంటాయని తోటి విద్యార్థులు తన మాట వినడం లేదని ఆ విద్యార్థుల పై విచక్షణారహితంగా బెల్ట్ తో కొట్టడానికి గల కారణాలు ఏమైనప్పటికీ సంబంధిత బాధిత విద్యార్థులకు తల్లి దండ్రులకు భరోసా ఇచ్చి సంబంధిత ఘటనపై జిల్లా అధికారి చేత విచారణ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ వసతి గృహంలో వున్నటువంటి విద్యార్థుల రక్షణ బాధ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించే విధంగా, ఆయా వసతి గృహలలో సంబంధిత అధికారులు రాత్రి అక్కడే నిద్ర చేసే విధంగా జిల్లా కలెక్టర్ తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ఇన్చార్జి వార్డెన్ గా వ్యవహరిస్తున్న రాముడు వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు.


## శ్రీస్వామి వారి హుండీ లెక్కింపు మొత్తం రూ.82,64,892/-

కదిరి(విజయ సారథి):శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, కదిరి కి సంబందించిన హుండిల లెక్కింపు కార్యక్రమము సోమవారము లెక్కింపు పూర్తి అయినందున నగదుగా రు.82,64,892/-లు మొత్తము వచ్చినది. బంగారు 12 గ్రాములు, వెండి 302 గ్రాములు కలదు.విదేశి కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 21కెనడా డాలర్స్ 20 ఆస్ట్రేలియా డాలర్స్ 20 ఒమన్ కంట్రీ రియాల్స్ 7 పై హుండిల లెక్కింపు మొత్తము అంతయు శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవములు 2025 సంవత్సరములకు సంబందించినది. హుండీల లెక్కింపు కార్యక్రమము ఆలయ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి అధ్వర్యములో లెక్కింపు చేపట్టడమైనది. హుండీ లెక్కింపు పర్యవేక్షణాధికారిగా శ్రీ.యన్.ప్రసాద్, తనీఖీఅధికారి, దేవాదాయశాఖ, హిందూపురము డివిజన్, వారు హాజరు అయినారు. హుండి లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది మరియు కెనరా బ్యాంకు, కదిరి మేనేజర్ శ్రీ.అనంతబాబు మరియు బ్యాంకు సిబ్బందితో పాటు వివిధ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## భారతదేశం లో ఏపీ ని క్రీడలు పరం గా నెంబర్ వన్ గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే & పియుసి ఛైర్మన్ శ్రీ కూన రవి కుమార్



శ్రీకాకుళం(విజయ సారథి):శ్రీకాకుళం పట్టణం లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశనీ ఈ రోజు నిర్వహించారు. ఏపీ సాఫ్ట్ బాల్ ప్రెసిడెంట్, ఆమదాలవలస శాసన సభ్యులు పియుసి చైర్మన్ శ్రీ కూన రవి కుమార్ అధ్యక్షతన మిగతా బాడీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో అన్ని జిల్లాల అధ్యక్షులు మరియు సెక్రెటరీలు పాల్గొన్నారు. రాష్ట్రంలో క్రీడలకు అత్యంత ప్రాముఖ్యతను ప్రభుత్వం కల్పిస్తుందని క్రీడాకారులకు అన్ని వసతులు సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఒలింపిక్ స్థాయికి రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు ఎన్నికయ్యే స్థాయిలో ఉండాలని దానికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సపోర్ట్ ఉ ంటుందని సాఫ్ట్ బాల్ గేమ్ మరింతగా రాష్టంలో డెవలప్మెంట్ కావాలని కోరారు.

## శ్రీకాకుళం బిజెపి మండల కమిటీ సమావేశం



శ్రీకాకుళం(విజయ సారథి):భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం తూర్పు మండల సమావేశం ఈ రోజు బీజేపీ శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో, మండల అధ్యక్షురాలు కనుగుల లలిత కుమారి అధ్యక్షతన జరిగింది. మండలంలోని సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తల సమక్షంలో నూతన మండల కమిటీ ఏర్పాటు గురించి చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథి బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వర రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతి రావు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర్రావు తదితరులు మాట్లాడుతూ కమిటీ ఏర్పాటులో పరిగణనలోకి తీసుకొనే పలు అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకరరావు, కద్దాల శ్యామ సుందర రావు, డాక్టర్ పైడి సింధూర, మళ్లపురెడ్డి మనోజ్ కుమార్, కలగదండు అప్పలసూరి, సాధు సీతమ్మ, బలివాడ విజయ సారధి, బలివాడ వెంకట జాహ్నవి, అగతమూడి కిశోర్, ఆరంగి సతీష్ కుమార్, దుండంగి శేషగిరి, గోవింద రాజులు, జామి కృష్ణారావు, పొదిలాపు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారుచల్లా వెంకటేశ్వర రావు బిజెపి శ్రీకాకుళం జిల్లా సహ ఎన్నికల అధికారి

## విద్యుత్ కాంట్రాక్టర్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కామనురు శ్రీనివాసులురెడ్డి రిలే నిరాహార దీక్షవిద్యుత్ కాంటాక్ట్ కార్మికుల ధర్నా

కడప విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు. తిరుపతి(విజయ సారథి):విద్యుత్ ఎస్పీడీసీఎల్ ఆఫీస్ తిరుపతి విద్యుత్ కాంట్రాక్టర్ కార్మికులు తమ దీర్ఘకాలం గా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుమార్ అధ్యక్షతన రిలే నిరాహారదీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి గారు ప్రారంభించారు. ఈ నిరాహార దీక్ష లకు మద్దతుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్ రెడ్డి హాజరై సమస్యలు వెంటనే పరిష్కరించాలని ధర్నా సందర్భంగా కోరారు. కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. అలాగే కడప సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసరెడ్డి నిరాహార దీక్షల సందర్భంగా మాట్లాడుతూ, డిస్కం పరిధిలోని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ డిస్కం అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ , వాచ్మెన్ నుండి షిఫ్ట్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారందరికీ పాత వేతనాలు చెల్లించాలని అలాగే ఏప్రిల్ 2022 నుండి వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగించాలని యూనియన్ నాయకులు నిర్ణయించారు. కాంటాక్ట్ కార్మిక సమస్యల పైన చీఫ్ జనరల్ మేనేజర్ గారికి హెచ్ ఆర్ డి కి వినతి పత్రం సమర్పించారు.




## ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ధర్నా

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి జయరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ ముందు బైఠాయించి నినాదాలు ఇచ్చారు. అనంతరం మంత్రాలయం తహసిల్దార్ ఎస్ రవికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా నాయకులు అంజి బాబు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇల్లు లేని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను వెంటనే తీర్చాలని, ప్రధానంగా మండలంలో నెలకొన్న తాగునీటి కొరత ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట కొత్త పైపులైను మరి ముఖ్యంగా మంత్రాలయం నుండి కల్లుదేవకుంట గ్రామానికి మరియు కళ్ళు దేవ కుంట గ్రామం గుండా చిలకలదోన గ్రామానికి వేసిన పాత ఎన్ఎపి పైపులైను తొలగించి కొత్త పైపులైను వేసి, అలాగే మంత్రాలయం మండల కేంద్రంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో నీటి ఎద్దడిని నివారించి, గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా చెల్లించాల్సినటువంటి పెండింగ్ బిల్లులు ఏవైతే ఉన్నాయో వాటిని తక్షణమే చెల్లించాలని, నియోజకవర్గ కేంద్రంగా మరియు మండల కేంద్రంగా ఉన్న మంత్రాలయంలో కనీసం వంద పడకల ఆసుపత్రి లేకపోవడం సిగ్గుచేటని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కడుబూరు మండల కార్యదర్శి తిక్కన్న, కార్యకర్తలు లక్ష్మన్న,అనిల్,ప్రాణేషు, అంజి, మారెప్ప, సురేషు, వీరేష్, దావీదు తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి భవిష్యత్ లో స్థిరపడండిజాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు(విజయ సారథి):ప్రొఫెషన్ కోర్సుల్లో నైపుణ్యం సాధించి, భవిష్యత్ లో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య విభిన్న ప్రతిభావంత విద్యార్థులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 13 ల్యాప్ టాప్ లను, 12 సెల్ ఫోన్లను జాయింట్ కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులకు అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతుల కొరకు 13 ల్యాప్ టాప్ లను ఇవ్వడం జరిగిందన్నారు.. అదే విధంగా ఇంటర్ కోర్సు పూర్తి చేసిన 12 మంది విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరిగిందన్నారు.ఒక్కొక్క ల్యాప్ టాప్ దాదాపుగా 58 వేల రూపాయలు ఉంటుందన్నారు.విద్యార్థులు ల్యాప్ టాప్ లు, మొబైల్ ఫోన్ లను వినియోగించుకుని వారి ప్రొఫెషనల్ కోర్సుల్లో నైపుణ్యం సాధించాలని, భవిష్యత్ లో ఉన్నత స్థానంలో స్థిరపడాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు సూచించారు... జాయింట్ కలెక్టర్ విద్యార్థులకు ల్యాప్ టాప్ లను అందజేస్తూ ఎక్కడ చదువుతున్నారు. ఏమి చదువుతున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.బాగా చదువుకోవాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి

### రీ సర్వే కి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య



కర్నూలు(విజయ సారథి):పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 55, కర్నూలు ఆర్డీఓ వద్ద 20, పత్తికొండ ఆర్డీఓ వద్ద 9, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 4 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ లో ఉన్న వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి కర్నూలు ఆర్డీఓ వద్ద 18, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 16, పత్తికొండ ఆర్డీఓ వద్ద 12, డిపిఓ వద్ద 3, డిఎస్ఓ వద్ద 2, ట్రైబల్ వెల్ఫేర్, డిఎంహెచ్ఓ, డిఈఓ, హౌసింగ్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రీ సర్వే కి సంబంధించి పైలెట్ ప్రాజెక్ట కింద ఎంపికైన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

### అకాల వర్షాలు తో నష్టపోయిన పంటల అంచనా నివేదికలు త్వరితగతిన తయారు చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం(విజయ సారథి):అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆర్జీలను స్వీకరించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్,రామ్మోహన్ డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే శనివారం సాయంత్రం ఉమ్మడి అనంతపురం జిల్లా నందు అకాల వర్షాలు వడగళ్ల వానతో జిల్లాలో అనేక చోట్ల ఉద్యానవన పంటలు నష్టం వాటిల్లిందని ముఖ్యంగా చేతికొచ్చిన అరటి పంటను రైతులు కోల్పోవడం జరిగిందని ఈ విషయమై జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని, ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రివర్యులు అకాల వర్షాల వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నదాతలు ఎవరు ఆందోళన చెందొద్దని రైతులకు భరోసా కల్పించడం జరిగిందని అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన, వ్యవసాయ, సిరికల్చర్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరమున్నచోట్ల సచివాలయ సిబ్బందిని, వీఆర్వోలను, అగ్రికల్చర్ అసిస్టెంట్లను తదితర సిబ్బందిని ఈ పనులకు ఉపయోగించుకోవాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని వారికి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారిలో భరోసా కల్పించాలని అన్నారు. ఈకేవై సీ ప్రక్రియ లో బొమ్మన హల్లు, తాడిపత్రి,అనంతపురం, వజ్ర కరూర్, కనేకల్లు, రాయదుర్గం, బెలుగుప్ప వెనుకబడి ఉన్నాయని ఈ మండలాల వారు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి:డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప(విజయసారథి): ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..× ×లింగాల మండలం బోనాల గ్రామానికి చెందిన మస్తాన్ అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మాకు ఊర్లో భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించి మా భూమి లో నాకు భాగం ఇప్పించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. మైదుకూరు మండలానికి చెందిన షేక్ హుస్సేన్ బి అనే మహిళ భర్తను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నానని నాకు ప్రభుత్వం మంజూరు చేసే వితంతు పింఛను మంజూరు చేయించాలని అర్జీని సమర్పించారు× సిద్ధవటం మండలం మాసుపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి అని రైతు ఆధార్ కార్డు నందు వయస్సు తప్పుగా దొర్లిందని నాకు పెన్షన్ అందడం లేదని నా వయస్సును నిర్ధారించి నాకు వృద్యాప పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com